


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 257 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 22 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :257 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 22 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్...

### భాస్కర్ అవార్డు గ్యారంటీ: నారా లోకేష్



- తల్లిని, చెల్లిని తరిమేసి బాబాయిని లేపేసిన వ్యక్తి జగన్ అంటూ లోకేష్ ఫైర్
- రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి అని తీవ్ర విమర్శ
- 2029లోపు కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తామని హామీ
- కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ ఫేక్ ఖాతాలతో కుట్ర
- గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉంటూ సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

- మిగతా 7లో






జగన్‌పై మంత్రి నాదెండ్ల ఫైర్..

## అన్ని విమర్శలకు ఘాటు కౌంటర్

- దీపం పథకంపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నాదెండ్ల ఆరోపణ
- మధ్యాహ్న భోజనం బియ్యంపై విమర్శలు అవగాహనారాహిత్యంతో చేసినవేనని వ్యాఖ్య
- స్పెషల్ ఫ్లైట్లపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు.. రూ.222 కోట్లు ఖర్చు చేశారని విమర్శ
- 5 కిలోమీటర్ల దూరం కోసం హెలికాప్టర్ వాడిన ఘనత జగన్‌దేనని ఎద్దేవా
- అమరావతి రైతుల త్యాగాన్ని గుర్తించకుండా సీఎంపై వ్యాఖ్యలు సరికాదని ఖండన

- మిగతా 7లో






## ‘స్త్రీ శక్తి’ థీమ్‌తో ‘మహానాడు-2026’...

### పండుగలా జరపాలన్న చంద్రబాబు

- ఈ ఏడాది మహానాడును ‘స్త్రీ శక్తి’ థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ నిర్ణయం
- మొత్తం 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్ బ్యూరో సమావేశంలో తీర్మానం
- మహానాడును పండుగలా జరపాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు
- ఇంధన పొదుపులో భాగంగా వర్చువల్‌గా జరిగిన పొలిట్ బ్యూరో సమావేశం
- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించాలని ఆదేశం


- మిగతా 7లో

48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో

## రాళ్లు పగిలే ఎండ!

- మిగతా 7లో

- నిప్పుల కొలిమిలా ఏపీ
- పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత
- పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రాష్ట్రంలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా నమోదు
- వచ్చే సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిక



ఎబోలా కలకలం.. భారత్-ఆఫ్రికా

## శిఖరాగ్ర సదస్సు వాయిదా!

- విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో చర్చించి నిర్ణయం
- ఆఫ్రికా కూటమితో సంప్రదింపులు
- డీఆర్‌సీ, ఉగాండాలో అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీ



ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ఎబోలా వైరస్ కలకలం రేపుతుండటంతో ఢిల్లీలో జరగాల్సిన నాలుగో ‘భారత్-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్’ వాయిదా పడింది. మే 28 నుంచి 31 వరకు జరగాల్సిన ఈ సదస్సును ప్రస్తుత ప్రజారోగ్య పరిస్థితుల దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా దేశాల్లో

- మిగతా 7లో

ఎయిరిండియా విమానంలో 179 మంది..

## త్రుటిలో తప్పిన ప్రమాదం!

- బెంగళూరులో రన్‌వేను తాకిన విమానం తోక
- గాలి అలల ఉద్ధృతికి తప్పిన బ్యాలెన్స్
- ప్రయాణికులు సురక్షితం
- విమానం నిలిపివేత
- దర్యాప్తు ప్రారంభించిన డీజీసీఏ

ఢిల్లీ నుంచి బెంగళూరు వచ్చిన ఎయిరిండియా విమానానికి ల్యాండింగ్ సమయంలో త్రుటిలో ప్రమాదం తప్పింది. రన్‌వేపై దిగుతున్న తరుణంలో దాని వెనుక భాగం (తోక) భూమిని బలంగా తాకింది. అయితే పైలట్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో అంతా సురక్షితంగా బయటపడ్డారు.



- మిగతా 7లో




## భూమా మౌనికకు దారేది...

భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయం అని తేలిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా సినీ నటుడు ఆమె భర్త మంచు మనోజ్ వెల్లడించారు. భూమా మౌనికా రెడ్డికి రాజకీయాలు కొత్త కాదనిఆయన చెప్పుకొచ్చారు. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు అని మనోజ్ సంచలన ప్రకటన చేశారు. దీంతో రాయల సీమ
రాజకీయాలతో పాటు కర్నూల్ ఆళ్ళ రాజకీయాల్లో కొత్త చర్చ వేడిగా వాడిగా రాజుకుంటోందివిషయానికి వస్తే భూమా కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో అందరికీతెలిసిందే. రాజకీయంగా ఆ కుటుంబం జిల్లాలో కీలక పాత్ర పోషించింది. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి దంపతులు రాజకీయాల్లో తమదైన శైలిలో ప్రాధాన్యతతో కూడిన పాత్ర పోషించారు. వారు దివంగతులుకావడంతో ఆ కుటుంబంలో బిడ్డలు ఇపుడు రాజకీయంగా తమ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు. ఇప్పటికే భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా రంగ ప్రవేశం చేసినఅఖిల ప్రియ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆళ్ళగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా టీడీపీ తరఫున ఉంటూ గట్టి పట్టు సాధించారుఇదిలాఉంటే భూమా నాగిరెడ్డి దంపతుల రెండవ కుమార్తె మౌనిక రెడ్డి ఇప్పుడు రాజకీయాల వైపు చాలా ఆసక్తిగా చూస్తున్నారు అని అంటున్నారు. మంచు మనోజ్ ఈ విషయాని ధృవీకరించడంతో పాటు మౌనికా
రెడ్డిది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనిక రెడ్డి రాజకీయానికి తెర లేచినట్లు అయింది. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు ఒక సోదరుడు రాజకీయ వారసత్వం విషయంలోపోటీ పడే పరిస్థితి వచ్చిందా అన్న చర్చ కూడా ఉంది. అయితే అఖిలప్రియకు గతంలో మౌనికా రెడ్డి రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయం వెనక ఉన్నారు. ఇక వారి సోదరుడు జగద్విఖ్యాత రెడ్డికూడా అఖిలప్రియ వెంట ఉన్నారు. మౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారి ఏ వైపు అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇక భూమా మౌనిక రెడ్డి రాజకీయంగా తన సొంత దారిలో వెళ్తారా అన్నది కూడా
చర్చకు వస్తోంది. ఆమెకు మంచు మనోజ్ పూర్తి మద్దతుగా నిలుస్తారని చెబుతున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ దంపతులు ప్రజల మన్నన పొందుతున్నారు. రాజకీయాలు పట్ల ఆసక్తి కూడాఉన్నట్లుగా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశం మీద తాజాగా కీలక వ్యాఖ్యలే చేశారు. దాంతో ఆమె ఎక్కడి నుంచి పోటీచేస్తారు, ఏది పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయిఇక భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోనూ వైసిపితోనూ ప్రజా రాజ్యంతోనూ సంబంధాలుఉన్నాయి. భూమా దంపతులు ఈ మూడు పార్టీల నుంచి ప్రజా ప్రతినిదులు అయ్యారు. దాంతో తెలుగుదేశంలో అక్క అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలుచూసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజారాజ్యంలో భూమా దంపతులు పనిచేసిన కారణంగా జనసేనలో ఏమైనా అవకాశం సంపాదించి అక్కడ నుంచి పోటీ చేస్తారా అన్నది కూడా మరొకచర్చగా ఉంది. ఏది ఏమైనా భూమా మౌనిక రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం మాత్రం కర్నూలు జిల్లా రాజకీయాల్లో కొత్తగా సంచలన కలిగించే అవకాశం ఉంది. అక్క చెల్లెలు ఇద్దరూ సర్దుబాటు రాజకీయంగాముందుకు సాగుతారా లేక ఎదురు బొదురు నిలిచి పోటీ చేస్తారా, అది కూడా వేరు వేరు పార్టీ నుంచి రాజకీయంగా ముందుకు వస్తారా అన్నది సైతం చూడాల్సి ఉంది. భూమా కుటుంబ వారసత్వం ఎవరిదిఅన్న ప్రశ్నకు జవాబుగా అఖిల ప్రియా ఉన్నారు. మరి పోటీగా మౌనిక రెడ్డి వస్తే మాత్రం రాజకీయం ఆళ్లగడ్డ నుంచి కర్నూలు జిల్లా వరకు రసకందాయంలో పడే అవకాశం ఉందని చెప్పక తప్పదు.

# ఈ ముసుగు ఎవరిది

**"కొద్ది ఏళ్లలో సాధారణ జీవితం నుంచి కోట్ల ఆస్తులు, విలాసవంతమైన కాన్వాయ్‌లు, భారీ ఖర్చుల దాకా ఎదిగిన కంబాల శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద చర్చగా మారింది. ఆధ్యాత్మిక సేవల వెనుక ఆర్థిక సామ్రాజ్యమా..? రాజకీయ అండా..? లేక మరేదైనా రహస్య ఫార్ములానా..? అన్న ప్రశ్నలకు సమాధానాలు కోరుతూ ప్రజలు దర్యాప్తు సంస్థల వైపు చూస్తున్నారు."**

**పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ నెట్ వర్క్**
**తూర్పుగోదావరి జిల్లా నుంచి మే 21:**




కొద్ది సంవత్సరాల వ్యవధిలో ఆధ్యాత్మిక వేదికల నుంచి ప్రభావవంతమైన వ్యక్తిగా ఎదిగిన కంబాల శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు మరింత చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఆయన ఆర్థిక ఎదుగుదల, పేర్ల వివాదం, రాజకీయ సంబంధాలపై అనేక ప్రశ్నలు తలెత్తగా... ఇప్పుడు అసలు చర్చ అంతా ఆస్తులు, ఆర్థిక వనరులు, ఖర్చుల చుట్టూనే తిరుగుతోంది.

స్థానిక వర్గాలు చెబుతున్న వివరాల ప్రకారం... గత కొంతకాలంగా భారీ స్థాయిలో ఆస్తుల కొనుగోళ్లు జరిగాయనే ప్రచారం వేగంగా సాగుతోంది. పలు ప్రాంతాల్లో భూముల కొనుగోళ్లు, నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు, విలాసవంతమైన వాహనాల వినియోగం... ఇవన్నీ ప్రజల్లో అనుమానాలకు దారితీస్తున్నాయి.

**ఆస్తులు ఎక్కడ..? ఎవరి పేర్లపై..?**

ప్రస్తుతం ప్రజల్లో వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న ఇదే.
ఏ ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేశారు..?
ఆ స్థలాల మార్కెట్ విలువ ఎంత..?
ఎవరి పేర్లపై రిజిస్ట్రేషన్లు జరిగాయి..?
బినామీ పేర్లతో ఆస్తులు ఉన్నాయా..?
అధికారిక రికార్డుల్లో ఇవి ప్రతిబింబిస్తున్నాయా..?
అనే ప్రశ్నలు సామాజిక వర్గాల్లో చర్చకు దారి తీస్తున్నాయి.
భారీ నిర్మాణాల వెనుక నిధులు ఎవరివి..?
కొన్ని ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న భవనాలపై కూడా ఇప్పుడు చర్చ మొదలైంది. ఆ నిర్మాణాలకు వినియోగిస్తున్న నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయన్నది స్థానికుల ప్రశ్న.

**ఆధ్యాత్మిక సేవల పేరుతో వచ్చిన విరాళాలా..?**

వ్యాపార ఆదాయమా..?
లేదా మరేదైనా మార్గాల్లో వచ్చిన డబ్బా..?
అన్న అంశాలపై ప్రజలు స్పష్టత కోరుతున్నారు.
విలాసవంతమైన జీవనశైలిపై సందేహాలు
కొద్ది సంవత్సరాల క్రితం సాధారణ జీవితం గడిపిన వ్యక్తి... ఇప్పుడు ఖరీదైన హోటళ్లలో బస చేయడం, విలాసవంతమైన వాహనాల్లో కాన్వాయ్‌లతో తిరగడం, భారీ స్థాయిలో ఖర్చులు చేయడం స్థానిక ప్రజల్లో అనేక ప్రశ్నలకు దారి తీసింది.
"ఈ స్థాయి ఖర్చులకు అధికారిక ఆదాయ వనరులు ఏమిటి..?" అన్న చర్చ ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**విరాళాల లావాదేవీలు అధికారికమేనా..?**

భారీ మొత్తాల్లో విరాళాలు ఇస్తున్నారనే ప్రచారం నేపథ్యంలో ఆ నిధుల లావాదేవీలు అధికారికంగా జరుగుతున్నాయా..? అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.
ట్రస్ట్ ఖాతాల ద్వారా నిధులు వెళ్తున్నాయా..?
ఆదాయ పన్ను రికార్డుల్లో నమోదు అయ్యాయా..?
లబ్ధిదారుల వివరాలు ఉన్నాయా..?
నగదు లావాదేవీలు జరుగుతున్నాయా..?
అనే అంశాలపై ప్రజలు సమాధానాలు కోరుతున్నారు.
దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాలా..?
ప్రస్తుతం సామాజిక వర్గాలు, స్థానిక ప్రజలు కోరుతున్నది ఒక్కటే...
సంబంధిత శాఖలు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని.
ఆదాయపు పన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇతర దర్యాప్తు సంస్థలు ఈ అంశంపై దృష్టి పెట్టాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.
బేతాళ ప్రశ్నలకు సమాధానం చెప్పే విక్రమార్కుడు వస్తాడా..?
బేతాళ కథల్లో బేతాళుడు వేసిన ప్రశ్నలకు విక్రమార్కుడు సమాధానాలు చెప్పినట్టే...
ఈ ప్రజా జీవితంలో ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే నాయకుడు వస్తాడా..?
"ఈ వ్యవహారాలన్నింటిపై పూర్తి నిజాలు బయటకు వస్తాయా..?"
లేక "చిదంబర రహస్యంలా మిగిలిపోతుందా..?"
అన్నది ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
ప్రస్తుతం జరుగుతున్న "కంబాల వ్యవహారం"పై పూర్తి స్థాయి విచారణ జరపాలని నిఘా సంస్థలు, ఆర్థిక దర్యాప్తు సంస్థలు స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఎపిసోడ్ -- 5 లో...**
**"కంబాల కోట్లు వెనక ఫార్ములా ఏంటి..?"**
**తృణప్రాయంగా ఖర్చు చేస్తున్న డబ్బు వెనుక అధికారిక లెక్కలున్నాయా..?**
**లేక "కాకి లెక్కలు" నడుస్తున్నాయా..?**
**ఫార్మాసిటీ.. వ్యాపార సంబంధాలు.. రాజకీయ అండ.. ఏది అసలు బలం..?**
**బిజెపి రాష్ట్ర అధిష్టానం ఏం చెబుతుంది..?**

# "మగువకే బాదంపప్పు గులామ్..?"

**గూడెంలో రియల్ ఎస్టేట్ డీల్స్, హనీ ట్రాప్ ఆరోపణలు, కోడిపందాల కేంద్రాలు, గెస్ట్ హౌస్‌లలో పేకాట క్లబ్బులు, రాజకీయ నాయకులతో రహస్య భేటీలు... ఇవన్నీ ఒకే నెట్‌వర్క్‌కు సంబంధించినవేనా..? "బాదంపప్పు -- కాలనాగు" వ్యవహారాల వెనుక ఇద్దరు కీలక బ్రోకర్లు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం బయటకు రావడంతో తాడేపల్లిగూడెంలో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. ముఖ్యంగా ఏసీబీ రైడ్ తర్వాత జరిగిన పరిణామాలు ఈ కథను మరింత సస్పెన్స్ థ్రిల్లర్‌గా మారుస్తున్నాయి.**

**గూడెం అండర్‌గ్రౌండ్ సెటిల్మెంట్ నెట్‌వర్క్ వెనుక ఇద్దరు 'డాన్'లు ఎవరు..?**

ఎడిటర్, పెన్ పవర్ । తాడేపల్లిగూడెం




తాడేపల్లిగూడెం...
బయటకు చూస్తే ప్రశాంత పట్టణం...
లోపలికి వెళ్తే రాజకీయాలు...
రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లు...
పోలీస్ లింకులు...
జూదం...
**కోడిపందాలు...**

ఇలా ఒక "అండర్‌గ్రౌండ్ సామ్రాజ్యం" నడుస్తోందన్న ఆరోపణలు ఇప్పుడు స్థానికంగా హాట్ టాపిక్‌గా మారాయి.
ఇప్పటికే "బాదంపప్పు -- కాలనాగు -- చైతన్యం" వ్యవహారాలపై వరుస కథనాలు బయటకు వస్తుండగా...
ఇప్పుడు ఆ నెట్‌వర్క్ వెనుక ఇద్దరు కీలక బ్రోకర్ల పేర్లు గూడెంలో సంచలనంగా మారాయి.
స్థానికులు చెబుతున్న ప్రకారం---
"గూడెంలో ఏ డీల్ జరిగినా... ఆ ఇద్దరి నీడ తప్పదట..."
రియల్ ఎస్టేట్ దందాలో కింగ్ ఎవరు..?
స్థానికంగా రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లలో కీలక పాత్ర పోషించే ఓ వ్యక్తి పేరు ఇప్పుడు గూడెంలో బలంగా వినిపిస్తోంది.
భూముల వివాదాలు...
రిజిస్ట్రేషన్ సమస్యలు...
సెటిల్మెంట్ ఒప్పందాలు...
ఏ వ్యవహారం జరిగినా...
"అతడే ఫైనల్ బ్రోకర్..."
అనే టాక్ వినిపిస్తోందట.
కానీ...

**ఈ కథలో అసలు సంచలన కోణం మరొకటి.**

స్థానికంగా వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం-
బాదంపప్పు - కాలనాగు దగ్గర అమ్మాయిలను కూడా ప్రభావం కోసం ఉపయోగించేవారట..!
ఈ ఆరోపణ ఇప్పుడు తాడేపల్లిగూడెంలో తీవ్ర చర్చకు దారి తీసింది.
ఇది కేవలం గుసగుసలా..?
లేక నిజంగా "హనీ ట్రాప్ నెట్‌వర్క్" నడిచిందా..?
అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
జూదం -- కోడిపందాల డాన్ ఎవరు..?
ఈ నెట్‌వర్క్‌లో మరో కీలక వ్యక్తి పేరు కూడా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

**స్థానికుల వాదన ప్రకారం---**

ఆ వ్యక్తి తన పొలంలోనే సంవత్సరమంతా కోడిపందాలు నిర్వహిస్తాడట.

**365 రోజులు అక్కడ పందేల వాతావరణమే ఉంటుందట..!**

రాత్రి వేళల్లో అక్కడికి వచ్చే కార్లు...
రహస్య సమావేశాలు...
లక్షల్లో తిరిగే నగదు...
ఇవన్నీ ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.
గెస్ట్ హౌస్‌లో పేకాట క్లబ్బా..?
స్థానికంగా వినిపిస్తున్న మరో ఆరోపణ మరింత సంచలనంగా మారింది.
ఆ వ్యక్తికి చెందిన గెస్ట్ హౌస్‌లో...
నిత్యం పేకాట క్లబ్ నిర్వహిస్తారన్న పబ్లిక్ టాక్ ఇప్పుడు గూడెంలో వైరల్ అవుతోంది..!
లోపల జరిగే డీల్స్...
రాత్రి సమావేశాలు...
పెద్దల రాకపోకలు...
ఇవి అన్నీ ఇప్పుడు అనుమానాలకు తావిస్తున్నాయి.
ఏసీబీ రైడ్ రోజు -- 200 మంది సమీకరణం..?
కాలనాగు ఏసీబీ రైడ్‌లో చిక్కుకున్న రోజు...
గూడెంలో ఒక్కసారిగా భారీ హడావిడి మొదలైందట.

**స్థానికుల వాదన ప్రకారం-**

ఈ ఇద్దరు బ్రోకర్ల ఆధ్వర్యంలోనే సుమారు 200 మంది వరకు సమీకరించారట..!
స్టేషన్ చుట్టూ జనసమూహం...
రాజకీయ చర్చలు...
ఫోన్ల రాకపోకలు...
ఇవన్నీ ఒక్కసారిగా పెరిగిపోయాయని చెబుతున్నారు.
నిఘా వర్గాలకే సమాచారం లీక్ అయ్యిందా..?
ఈ వ్యవహారంలో మరో కీలక అంశం ఇప్పుడు బయటకు వస్తోంది.
పోలీసు నిఘా వర్గాల నుంచే సమాచారం పై అధికారులకు చేరిందన్న ప్రచారం జరుగుతోంది.
అంటే...
ఈ నెట్‌వర్క్ ప్రభావం పోలీస్ వ్యవస్థలో ఎంత లోతుగా ఉందో ఊహించుకోవచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు.
మినిస్టర్‌ను హుటాహుటిన కలిసిన టౌన్ అధికారులు..?
ఈ కథలో ఇప్పుడు మరో రాజకీయ ట్విస్ట్ బయటకు వస్తోంది.

**స్థానికుల గుసగుసల ప్రకారం---**

ఈ ఇద్దరు బ్రోకర్ల ఆధ్వర్యంలో...
తాడేపల్లిగూడెంలో ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడితో కలిసి...
అదే పార్టీకి చెందిన ఓ మినిస్టర్‌ను టౌన్ పోలీస్ అధికారులు హుటాహుటిన కలిశారట..!
ఆ భేటీ ఎందుకు జరిగింది..?
ఏం చర్చ జరిగింది..?
ఎవరిని కాపాడేందుకు ఆ ప్రయత్నాలు జరిగాయి..?
అన్న ప్రశ్నలు ఇప్పుడు గూడెంలో హాట్ టాపిక్‌గా మారాయి.
క్లైమాక్స్
తాడేపల్లిగూడెంలో ఇప్పుడు ఒక్కటే చర్చ---
బాదంపప్పు...
కాలనాగు...
చైతన్యం...
రియల్ ఎస్టేట్ బ్రోకర్లు...
జూదం డాన్‌లు...
రాజకీయ లింకులు...
ఇవి అన్నీ ఒకే నెట్‌వర్క్ భాగాలా..?
రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లు...
అమ్మాయిల ఎరలు...
కోడిపందాలు...
పేకాట క్లబ్బులు...
రాజకీయ భేటీలు...
ఇది కేవలం ప్రచారమా..?
లేక నిజంగానే గూడెంలో ఒక భారీ "అండర్‌గ్రౌండ్ సెటిల్మెంట్ సామ్రాజ్యం" నడిచిందా..?
ఇప్పుడు ప్రజల్లో ఒక్కటే ప్రశ్న---
"బాదంపప్పు" వెనుక ఉన్న అసలు రాజకీయ -- సెటిల్మెంట్ మాఫియా ఎంత పెద్దది..?

**ఎపిసోడ్ -9 లో**
**ఎమ్మార్వో ఆఫీస్, మున్సిపల్ ఆఫీస్ లలో ఉన్న ఇంటర్నల్ లింక్స్ ఏమిటి..?**
**పెన్ పవర్ దర్యాప్తు కొనసాగుతుంది..**

# మూడు రోజులుగా బీఎస్ఎన్ఎల్ సేవలు బంద్

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న దారకొండ గ్రామ ప్రజలు**

**సీలేరు, పెన్ పవర్, మే 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ గ్రామంలో సోమవారం నుంచి బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ సేవలు నిలిచిపోయాయి. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెల్ టవర్ సేవలు నిలిచిపోవడంతో ఉపాధి హామీ పథకం నగదు లావాదేవీలు, బ్యాంకు పనులు, గ్రామ సచివాలయ ఆన్‌లైన్ సేవలు తదితర కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయి. అత్యవసర సమయంలో కూడా ఫోన్ సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. ప్రతి నెలా ఏదో ఒక కారణంతో బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోతున్నాయని, ఒకవేళ సిగ్నల్స్ వచ్చినా ఇంటర్నెట్ సరిగా పనిచేయడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఎండ తీవ్రత: ప్రజల రక్షణే ప్రాధాన్యం

**జిల్లా కలెక్టర్ నిషాంతి**



**పాడేరు, పెన్ పవర్, మే 21:** ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు, ఉపాధి వేతనదారుల రక్షణే ప్రథమ ప్రాధాన్యతగా ఉపాధి హామీ చీ=జు+ూ పనుల వేళల్లో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ నిషాంతి.టి తెలిపారు. పనిచేసే సమయంలో మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీరు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రస్తుతం ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారులు పాల్గొనగా, మండల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలో రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యంత అవసరం ఉంటే తప్ప మధ్యాహ్నం బయటకు రావద్దు. బయటకు వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు.

ఉపాధి హామీ కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎండ తీవ్రత పెరగకముందే ఉదయం పూట పనులు ముగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులు జరిగే చోట నీడ, మంచినీరు, మజ్జిగ సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని, చలవ పందిళ్లు, రక్షణ పరికరాలు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.

సచివాలయ సిబ్బంది ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. "ప్రజల ప్రాణాల రక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్ స్టాప్‌లలో, ముఖ్యమైన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల తహసిల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ నాగేశ్వరావు, డ్వామా పీడీ కె. విద్యాసాగర్, సిపిఓ ప్రసాదరావు, పీడీ ఏపీఎంఐపి రహీం, జిల్లా పశు వైద్యశాఖ అధికారి ఎం. కరుణాకర్, అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రదీప్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకార భరోసా నిధుల కోసం గంగపుత్రుల ఆందోళన

**ఐదు రోజుల్లో డబ్బులు జమ చేస్తామని ఫిషరీస్ అధికారుల హామీ**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన "మత్స్యకార భరోసా" పథకం నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నం ఫిషిం గ్ హార్బర్‌లో మత్స్యకారులు భారీ ఆందోళన చేపట్టారు. వాసుపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనకు డ్రైవర్లు, కళాశీల సంఘం అధ్యక్షుడు వంకా గురుమూర్తి మద్దతు తెలిపా రు. వందలాది మంది మత్స్యకారులు జాయిం ట్ డైరెక్టర్ ఫిషరీస్ కార్యాలయం ఎదుట చేరుకు ని ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఇటీవల నెల్లూరు జిల్లా తుమ్మల పెంటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్య కార భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది అర్హుల ఖాతాల్లో ఇప్పటికీ నిధులు జమ కాలేదని మత్స్యకారులు ఆరోపించారు. గత ఏడాది కూడా సుమారు 750 మంది అర్హులకు భరోసా అందలేదని, ఒక్క విశాఖ జిల్లాలోనే దాదాపు రూ. 1.50 కోట్ల నిధులు నిలిచిపోయా యని వాసుపల్లి జానకిరామ్ తెలిపారు.

డీజిల్ సబ్సిడీ కార్డుల ఆధారంగా లబ్ధిదారుల ను గుర్తించడం అన్యాయమని మత్స్యకారులు మండిపడ్డారు. ఆ కార్డులు బోట్ యజమానుల పేర్లపై ఉంటాయని, సముద్రంలో వేటకు వెళ్లే అసలు మత్స్యకారులకు భరోసా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ ఫిషరీస్ లక్ష్మణరావుతో మత్స్యకారులు వాగ్వాదానికి దిగారు. సాంకేతిక సమస్యల వల్లే ఆలస్యం జరిగిందని, ఐదు రోజుల్లోగా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు హామీ ఇచ్చారు.

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఫిషింగ్ హార్బర్‌కు చేరుకుని మత్స్యకారులతో చర్చించారు. శాంతిభద్రతలకు భంగం కలగకుం డా సహకరించాలని కోరుతూ సోమవారం వరకు వేచి చూడాలని సూచించారు. వాసుపల్లి జానకిరామ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని తెలిపారు. సోమవారం నాటికి నిధులు జమ కాకపోతే జిల్లా కలెక్టర్‌ను కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయంపై రాజకీయ పార్టీలు కూడా స్పందించాలని కోరారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో నిధులు సిద్ధం చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ఆర్థిక సమస్యల కారణంగా నిధుల విడుదల ఆలస్యం అవుతోందని అధికారులు చెబుతున్నారని, ఇది సమర్థవంతమైన పరిపాలన కాదని అన్నారు.

మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నాయని, పిల్లల చదువు లు, ఇంటి ఖర్చులు, జీవన వ్యయాలు భరించ లేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మత్స్యకారుడికి వెంటనే భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతితో అరకు ఎంపీ డాక్టర్ తనూజ రాణి భేటీ



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు, పెన్ పవర్, మే 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ టి. నిశాంతిను అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. గుమ్మ తనూజ రాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న వివిధ ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించినట్లు తెలిసింది. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, పారదర్శక పరిపాలన కోసం ప్రత్యేక కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ నిశాంతి పేర్కొన్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శెట్టి వినయ్ కూడ పాల్గొన్నారు.

# పాడేరు జిల్లా ఆసుపత్రిలో అంబులెన్స్ లేక నరకయాతన పడుతున్న పేషెంట్లు.




**జిల్లా కలెక్టర్ మరియు పాడేరు ఐటిడిఏ పిఓ చొరవతో, రెండు అంబులెన్సు, ఒక 108 అంబులెన్స్ తో పేషెంట్లకు కేజీహెచ్ లో తరలింపు**

**పాడేరు, పెన్ పవర్, మే 21:** పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కేసులను కేజీహెచ్ లో రిఫరల్ చేయాలంటే అంబులెన్స్ లేక నరకయాతన పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు వారు మాట్లాడుతూ: 1) కిముదు లింగన్న 60 సంవత్సరాలు తలకి ప్రాబ్లం, మరియు ఆర్ట్ ప్రాబ్లం తో ఉదయం 10 గంటలకు కేజీహెచ్ రిఫరల్ రాశారు. అదేవిధంగా 2)కాదేలి చంటిబాబు 31 సంవత్సరాలు పచ్చ కామెర్లు, లివర్, కిడ్నీ ప్రాబ్లం ఉదయం 10 కేజీహెచ్ లో గంటలకు రిఫరల్. 3) తమర్బా హరి 55 సంవత్సరాలు కాళ్లు రావటం లేదు నిన్న కేజీహెచ్ లో రిఫరల్ చేశారు ఈరోజు రాత్రి ఆరు గంటల వరకు అంబులెన్స్ లేదు జిల్లా కలెక్టర్ మేడం గారు మరియు పిఓ గారికి ఫోన్ చేయటంతో వెంటనే స్పందించి రెండు అంబులెన్సులు ఒక 108 అంబులెన్స్ ఏర్పాటుచేసి కేజీహెచ్ లో రిఫరల్ చేశారు. పాడేరు ఐటిడిఏ పిఓ గారు చొరవ చాలా అభినందనీయం నాలుగైదు సార్లు ఫోన్ చేసి అంబులెన్స్ వచ్చిందా లేదా అని స్వయంగా ఫోన్ చేసి అడిగి తెలుసుకుని, డిఎంహెచ్ఓ ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చిందా లేదా మరియు డాక్టర్లు ఫోన్ చేశారా లేదా అని 10, 20 నిమిషాలకు ఫోన్ చేసి అడిగి తెలుసుకోవడం పాడేరు ఐటిడిఏ పిఓ గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# టెక్కలిలో దాహం కేకలు

**టెక్కలి పట్టణంలో వేధిస్తున్న తాగునీటి సమస్య పట్టించుకోని అధికారులు**

**టెక్కలి, పెన్ పవర్ మే 21 :** శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం టెక్కలి టౌన్ లోని సర్వమంగళ మెట్ట వీధి, ఎన్టీఆర్ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో త్రాగునీరు అందక స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొన్ని వీధుల్లో పూర్తిగా నీరు అందడం లేదు. మరికొన్ని ప్రాంతాల్లో అరకొరగా మాత్రమే నీళ్లు వస్తున్నాయి. అదే సమయంలో కొన్ని వీధుల్లో నిర్లక్ష్యం వల్ల లక్షల లీటర్ల మంచినీరు వృధాగా డ్రైనేజీల పాలవుతోంది. వృధాగా పోతున్న నీటిని అరికట్టలేకపోవడం, నీరు అందని ప్రాంతాలకు అందించలేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు.

టెక్కలి టౌన్ పరిధిలో ఎర్రం నాయుడు త్రాగునీటి ప్రాజెక్టు ఉన్నప్పటికీ పట్టణ ప్రజలకు నీరు అందకపోవడం శోచనీయం. ఇంకెన్నాళ్లు టెక్కలి ప్రజలు బిందెలు పట్టుకుని నీళ్ల కోసం పడిగాపులు కాయాలని ప్రశ్నిస్తున్నారు.

తీవ్రంగా నీటి ఎద్దడి ఉన్న వీధులు:

ఎన్టీఆర్ కాలనీ, కుమ్మర వీధి, సర్వమంగళ మెట్టవీధి, గోదగల వీధి, పాల కేంద్రం వెనుక ప్రాంతం, పెద్ద శివాలయం వీధి, దిగువ మత్స్యకార్ల వీధి, సర్వ మంగళ వీధి ఈ వీధుల్లో పూర్తిగా నీరు అందడం లేదు. మరికొన్ని వీధుల్లో అరకొరగా మాత్రమే వస్తోంది.

నీరు అందని వీధుల్లో ఇప్పటికీ కొత్త పైపులైన్లు వేయలేదు. ఎగువ ప్రాంతాలకు త్రాగునీరు అందడం లేదు. దిగువ ప్రాంతాల్లో మాత్రం అధికారుల నిర్లక్ష్యం వల్ల త్రాగునీరు వృధాగా డ్రైనేజీలోకి వెళ్తోంది. ఇలా సంవత్సరాలు గడుస్తున్నా సమస్యకు పరిష్కారం లభించడం లేదు.

ఎండాకాలం వస్తే బోర్లలో నీరు ఉండదు. పంచాయతీ వారు కొన్ని నిమిషాలు మాత్రమే నీరు విడుదల చేసి చేతులు దులుపుకుంటున్నారు. త్రాగునీటి ప్రాజెక్టు ఉన్నప్పటికీ ప్రజలకు నీరు ఎందుకు అందడం లేదో అర్థం కాని పరిస్థితి. టెక్కలి నుండి ఎర్రం నాయుడు తాగునీటి ప్రాజెక్టు ద్వారా

పక్క గ్రామాలకు నీటిని తరలిస్తున్నారు గానీ, టెక్కలి టౌన్ ప్రజల దాహం తీర్చడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి వీధిలో మహిళలు తాగునీటి కోసం కొట్లాడుకోవడం తప్పడం లేదు.

ఇంకెన్నాళ్లకు మా వీధుల్లో పూర్తి సమయం త్రాగునీరు అందుతుంది? మాకు న్యాయం చేసేది ఎవరు? మా కష్టాలు ఎవరికీ పట్టవా?" అని ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో స్థానిక ప్రజలు కన్నీటి పర్యంతమవుతున్నారు.



ప్రజల డిమాండ్లు:

నీరు అందని వీధులన్నింటికీ తక్షణమే ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలి.

వృధాగా పోతున్న నీటిని వెంటనే అరికట్టాలి. బురద నీరు, పురుగులు నీరు రాకుండా అరికట్టాలి, లీకేజీలకు శాశ్వత మరమ్మతులు చేయాలి. అనేక సంవత్సరాలు గడుస్తున్నా మురుగు నీరు కలుషితం మాత్రం అరికట్టలేకపోతున్నారు,

కొత్త పైపులైన్లు వేసి, అన్ని వీధులకు సమానంగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా జిల్లా సంబంధిత అధికారులు స్వయంగా జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు..



**చీపురుపల్లి పెన్ పవర్ మే 21** :తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తన కార్యకర్తలకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించుకుంది. చీపురుపల్లి మండలం, చొక్కారపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దివంగత బొల్లు పైడి రాజు పేరున ఉన్న పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ ?5 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ నగదు నేరుగా వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించారు. పైడి రాజు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ తరపున మంజూరైన ?5 లక్షల బీమా సొమ్ము వారి ఖాతాలో జమ అయిన విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు వివరించారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఐటీడీఏ ఏర్పాటు హామీ ఎప్పటిలోగా అమలు చేస్తారు?

మంత్రి అచ్చన్న ను ప్రశ్నించిన సిపిఎం నాయకులు




**టెక్కలి, పెన్ పవర్ మే 21 :** జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామన్న ఎన్నికల హామీని ఎప్పటిలోగా అమలు చేస్తారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్న నాయుడిని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు ప్రశ్నించారు. సిపిఎం మండల కన్వీనర్ కొల్లి ఎల్లయ్య అధ్యక్షతన టెక్కలి మండలం జక్కరపేట లో జరిగిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ర్యాలీ అనంతరం సభ జరిగింది. ర్యాలీ ప్రారంభానికి ముందు సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఐటీడీఏ లేకపోవడంతో గిరిజనలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన భూములు గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. సరిహద్దు గ్రామాల్లో గిరిజనులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకునే పరిస్థితిలో లేదని విమర్శించారు. గిరిజనలు పండించిన గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో గిరిజనులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టం ప్రకారము గిరిజనులు పోడుచేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాల్లో విద్య వైద్యం అందుబాటులో లేదని విమర్శించారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దుర్గ గెడ్డపై సరియాపెల్లి రిజర్వాయర్ నిర్మాణం చేస్తామన్న ప్రభుత్వ వాగ్దానము నేటికీ నీటి మూటలుగా మిగిలిపోయావని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ లేకపోవడంతో గిరిజన గ్రామాల్లో నీరందక వ్యవసాయం దెబ్బతిని తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివలన వలసలు వెళ్లిపోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. భీంపుపురం వద్ద పీహెచ్ సి సెంటర్ పెట్టాలని ప్రజలు కోరుతున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిహెచ్.సి లేకపోవడంతో గిరిజనులకు వైద్యం అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు ఎదుర్కొన్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకపోతే దశలవారీ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బగాది వాసుదేవరావు, బొంతు అప్పారావు, బందపల్లి రవి, బొంతు నరసమ్మ ,బొంతు లక్ష్మమ్మ,డి.హరేషు, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా కమిటీల్లో కొత్త నియామకాలు

- పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలి కె.కె రాజు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21 :**వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మరియు జిల్లా కమిటీల్లో పలు కీలక పదవులకు నూతన ని యామకాలు చేపట్టారు. విశాఖపట్నం జిల్లాకు చెందిన ప్రసాద్ రాజును రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శిగా, జీలకర్ర నాగేంద్రను రాష్ట్ర ఆర్‌టీఐ విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, దివ్యక ళను జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా నియమిం చారు.ఈ సందర్భంగా నూతనంగా నియమి తులైన నాయకులు వైఎస్సార్‌సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శ్రీ కె.కె రాజును కలిసి శాలు వాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి మరియు బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు సమన్వ యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్ర జల సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లా లని సూచించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు తాడి జగన్నాధరెడ్డి, పీవీ నారాయణ, అనుబంధ విభాగం జోనల్ అధ్యక్షుడు అంబటి శైలేష్, జిల్లా అధ్యక్షుడు నీలి రవి, దేవరకొండ మార్కండేయులు, బొండా ఉమామహేశ్వరరావు, బాజీ నాయుడు, మనోజ్ తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైలు లో తరలిస్తున్న 14 కిలోలగంజాయి పట్టివేత. ఇద్దరు అరెస్ట్.. డీఎస్పీ రాఘవులు..



**చీపురుపల్లి పెన్ పవర్ మే:** జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు, చీపురుపల్లి డిఎ స్పి ఎస్ రాఘవులు ఆధ్వర్యంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకరరావు , బుదరాయవలస, గరివిడి గుర్ల ఎస్సై గార్లు, వారి సిబ్బంది ,ఈగల్ టీం ,డాగ్స్ స్క్వాడ్ మరియు జిఆర్పి పోలీసు వాళ్లతో కలిసి, గంజాయిని అరికట్టడానికి ట్రైన్ చెకింగ్ కార్యక్రమం గురువారం కండక్ట్ చెయ్యగా, అందులో భాగంగా బ్రహ్మపుర నుండి విశాఖపట్నం వెళ్తున్న ప్యాసింజర్ ట్రైన్ నెం. 58531 చీపురుపల్లి లో ఎక్కి తనిఖీ చేయగా మార్గమధ్యంలో నెల్లిమర్ల చేరే సరికి 11వ నెంబర్ భోగి లో ఇద్దరు అనుమానితులను పట్టుకోవడం జరిగింది హరి డీఎస్పీఎస్ రాఘవులు గురువారం నాడు విలేకరులకు వివరించారు. వాళ్ల వద్ద మూడు బ్యాగులు సీటు కింద గుర్తించగా ఆ బ్యాగులు ఎవరని అడగగా, వారితో ప్రయాణిస్తున్న ప్రయాణికులు, ఆ బ్యాగులో వారివే అని నిర్ధారణ చేసుకొని పరిశీలించగా ఆ బ్యాగలను చెక్ చేయగా, బ్యాగులో బ్రౌన్ కలర్ రంగు కలిగిన, 14 ప్యాకెట్లు దొరికాయ్ అన్నారు. వాటిని ఓపెన్ చేసి వాసన చూడగా గంజాయి గా గుర్తించమన్నారు. తదుపరి గంజాయి తరలిస్తున్న వ్యక్తులు ఎల్దోసి పార్ట్ మార్క్ జోసఫ్ ఒకరిగా, 21 సంవత్సరాలు కల ఎర్నాకులం కేరళ వ్యక్తిగా సైబర్ ఫారిన్ సిక్స్ సెన్స్ చదువుతున్నట్లు గుర్తించమన్నారు. రెండో వ్యక్తి దేవానంద కోడవరం సన్నాఫ్ సంతోషి 21 సంవత్సరాలు కాసర్ఘాట్ జిల్లా, కేరళ , బీసీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లు తమ పరిశీలన తెలిసిందని డీఎస్పీ వివరించారు. పై వ్యక్తులు ఇద్దరూ చెడు వ్యసనాలకు అలవాటపడి తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి వ్యాపారం చేద్దామని బరంపురం చెందిన రాహుల్ అనే వ్యక్తి వద్ద పై గంజాయిని కొనుగోలు చేసినట్లు డి.ఎస్పీ ఎస్ రాఘవులు తెలిపారు వారి వద్ద నుండి మొత్తం 14 గంజాయి ప్యాకెట్లలో సుమారు 14 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, ఇద్దరు నిందితులను వారి వద్ద ఉన్న 2 సెల్ ఫోన్స్ ను, తదుపరి దర్యాప్తు నిమిత్తం అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కేసుకు సంబంధించిన ఇద్దరు నిందితులను స్వాధీనం చేసుకున్న గంజాయిని తదుపరి విచారణ నిమిత్తం పలాస జిఆర్పీ పోలీసులకు అప్పగించడం జరిగినది హనీ డిఎస్పి వివరించారు.ట్రైన్‌లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఈ తనిఖీలు మరియు గంజాయి పట్టివేత చర్యలను చేపట్టిన పోలీసులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని జిల్లా ఎస్పీ ఏ ఆర్. దామోదర్ సారధ్యంలో నిరంతరముగా మత్తు పదార్థాల రవాణా అమ్మకాలు వాడకాల పైన నిఘాపిస్తామని ఈ సందర్భంగా డిఎస్పి వివరించారు.

## గోపాలపట్నంలో శ్రీమోదకొండమ్మ అమ్మవారి పండగకు సన్నాహాలు





గోడపత్రిక ఆవిష్కరించిన పెతకంశెట్టి మౌర్యసింహా

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 21 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని గోపాలపట్నం, ఇందిరానగర్ కొండపై కొలువై ఉన్న శ్రీమోదకొండమ్మ అమ్మవారి వార్షిక పండగ ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే గణబాబు తనయుడు పెతకంశెట్టి మౌర్యసింహా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా మౌర్యసింహా మాట్లాడుతూ, "అమ్మలగన్న అమ్మగా, సత్యమైన తల్లిగా, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా శ్రీమోదకొండమ్మ అమ్మవారు విశాఖ ప్రజల మన్ననలు పొందుతున్నారని" పేర్కొన్నారు. ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ, గ్రామ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 16వ తేదీ మంగళవారం ప్రధాన పండుగను వైభవంగా నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఉత్సవాల వివరాలను వెల్లడిస్తూ, జూన్ 14న "పుట్టబంగారం" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సోమవారం తొలేళ్ల సంబరాలు, అమ్మవారి ప్రతిమలతో భారీ సారె ఊరేగింపు జరగనుందని చెప్పారు. మంగళవారం ప్రధాన పండుగ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేవీ బాలసుబ్రమణ్యం, ఎస్‌జేఎస్ జర్నలిస్ట్ సంఘం మరియు చేనేత సంఘ అధ్యక్షులు చింతల బాస్కర్, దాడి రమేష్ నాయుడు, నారిపిన్ని సత్తిరాజు, శరగడం సురేష్, గౌరవ అధ్యక్షులు ఉల్లూరి ప్రకాష్ పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షులు నానేపల్లి జయశంకర్, కార్యదర్శి గండేపల్లి కనకకుమార్, కోశాధికారి ఇమంది శ్రీను, సిరిమళ్ల ధర్మరాజు, కల్యాణ మండపం చైర్మన్ శీరం రాము, ఉపాధ్యక్షులు దుడ్డు రాంబాబు, దన్నిన కృష్ణ, జోజి, గణేష్, సిరిమళ్ల గౌరీ, గొలగాని ఉమ, కడిమి రామకృష్ణ, ఇంటి వెంకట్, కొమ్మనాపల్లి త్రినాద్ తదితరులు హాజరై ఉత్సవ విజయవంతానికి తమ సహకారం అందించారు.

## జిల్లాలో 21 కేంద్రాలు.

- మే 25 నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు
- పకడ్బందీ ఏర్పాట్లకు అధికారుల కు డీఆర్వో ఆదేశాలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21 :**ఎం విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నెల 25వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు జరిగే పరీక్షలను ఎలాంటి అంతరాయాలు లేకుం డా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీఆర్వో సూచిం చారు.జిల్లాలో మొత్తం 5,583 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరుకానుండగా, అందులో 3,692 మంది రెగ్యులర్, 972 మంది ప్రైవేట్, 919 మంది ఒకేషనల్ ఇంటర్ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఇందుకోసం జిల్లావ్యాప్తం గా 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 9.30 గం టల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఉన్న ఫోటోకాపీ, జిరాక్స్ దుకా ణాలను పరీక్షల సమయంలో మూసివేయాలని సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల రవాణా, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆయా మార్గాల్లో ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. సమా వేశంలో , తో పాటు పోలీసు, జీవిఎంసీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానంలో వైభవంగా ధర్మకర్మల మండలి ప్రమాణస్వీకారం



- ముఖ్యఅతిథులుగా హాజరైన పలువురు ఎమ్మెల్యేలు
- సభ్యులను అభినందించిన ధర్మకర్త, చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు

**సింహాచలం, పెన్ పవర్, మే 21 :** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతన ధర్మకర్మల మండలి (ట్రస్ట్ బోర్డ్) ప్రమాణస్వీకార మహోత్సవం గురువారం ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. సింహాచలం కొండపై జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, కొత్తగా నియమితులైన సభ్యుల కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు శాస్త్రోక్తంగా నూతన ధర్మకర్మల మండలి సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. వేదమంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణతో పాటు పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నరసాపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్. కోటేశ్వరరావు కూడా హాజరయ్యారు. దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు వర్చువల్ విధానంలో కార్యక్రమంలో పాల్గొని నూతన సభ్యులను అభినందించారు. ఆలయ పరిపాలనలో పారదర్శకత, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, దేవస్థానం అభివృద్ధి లక్ష్యంగా సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రమాణస్వీకారం చేసిన సభ్యులు

నూతన ధర్మకర్మల మండలిలో మాకేన సీతారాం పాత్రుడు (నవీన్), కసిరెడ్డి దామోదర్, చలమూరి భారతి, కరక దేవుడు, కనకాల మురళీమోహన్, వెంపడాపు అన్నపూర్ణ, బీతాల నీరజ లక్ష్మీ కుమారి, మధుపద సన్యాసిరావు, డాక్టర్ ధరణి బండ్ల, నీతిపల్లి మహేష్, పెద్దిశెట్టి ఉష శ్రీ, లలిత జ్యోతి, గుత్తికొండ శ్రీలత, సుసరపు గణపతిరావు, చల్లాంగి జ్ఞానేశ్వరి, పావులూరి శ్రీనివాసరావు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఆలయ ప్రధాన అర్చకులు గూడవర్తి శ్రీనివాస ఆచార్యులు కొనసాగుతుండగా, ప్రత్యేక ఆహ్వానితులుగా బొక్కం స్వామి నాయుడు, వేదుల దక్షిణామూర్తి పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి, నూతన సభ్యులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమం అనంతరం సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మధులత, డిప్యూటీ ఈవో సింగం రాధ, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఇతర సిబ్బంది కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సింహాచలం దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా నూతన ధర్మకర్మల మండలి కీలక పాత్ర పోషించనున్నదని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సింహాచలం దేవస్థానంలో ప్రత్యేక ఉత్సవాలు

### భక్తుల దర్శన సమయాల్లో మార్పులు

### నృసింహ జయంతి సందర్భంగా విశేష ఏర్పాట్లు

**సింహాచలం, పెన్ పవర్, మే 21 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింహాచలంలో శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్రం మరియు శ్రీ నృసింహ జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహక అధికారి జలేపల్లి వెంకటరావు తెలిపారు. ఈ మేరకు దేవస్థానం కార్యాలయం నుంచి అధికారిక ప్రెస్ నోట్ విడుదలైంది. దేవస్థానం ప్రకటించిన వివరాల ప్రకారం, ఈ నెల 26, 27, 28 తేదీలలో శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్ర మహోత్సవాల నిర్వహణ నేపథ్యంలో ప్రతిరోజూ రాత్రి 7 గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించబడుతుంది. రాత్రి 7 గంటల అనంతరం ఆలయంలో ప్రత్యేక ఆరాధనలు, అంతర్గత కార్యక్రమాలు నిర్వహించబడనున్నందున సాధారణ దర్శనాలు నిలిపివేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఇక 29 మే తేదీన ఆలయంలో నిర్వహించే సేవల్లో కూడా మార్పులు చేశారు. ఉదయం నిర్వహించే స్వాతి హోమం మినహా సుప్రభాతం, ఆరాధన, గరుడసేవ, కళ్యాణోత్సవం వంటి సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు సహస్రనామార్చన నిర్వహించనున్నారు. అలాగే ఆ రోజు కూడా రాత్రి 7 గంటల వరకు మాత్రమే భక్తులకు దర్శనం కల్పించబడుతుంది. అదేవిధంగా మే 30 నాడు శ్రీ నృసింహ జయంతి సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కృష్ణపురం గోశాలలోని నృసింహవనంలో వెలసి ఉన్న శ్రీ నృసింహస్వామివారికి సాయంత్రం 4 గంటల నుంచి విశేష అర్చనలు జరగనున్నట్లు అధికారులు తెలిపారు. నృసింహ జయంతి రోజున ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముండటంతో, సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే సాధారణ దర్శనాలు అనుమతించబడతాయని దేవస్థానం స్పష్టం చేసింది. అనంతరం ఆలయ ఉత్సవ కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడనున్నాయి. భక్తులు ఈ మార్పులను గమనించి తమ దర్శనాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారాన్ని ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను దేవస్థానం కోరింది.



# డాక్టర్ సుధాకర్ వర్ధంతి సభలో వైసిపి పాలనపై గణబాబు తీవ్ర విమర్శలు

**"దళితుల హక్కుల కోసం పోరాటమే డాక్టర్ సుధాకర్‌కు నిజమైన నివాళి"**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 21** : స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో దళితులపై తీవ్ర స్థాయిలో అణచివేత, దాడులు జరిగాయని ఆరోపించారు. కరోనా సమయంలో వివాదాస్పద ఘటనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ సుధాకర్ ఆశయాల సాధన కోసం దళితుల హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తోటపోలమ్మ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ సుధాకర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గణబాబు, ముందుగా డాక్టర్ సుధాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కరోనా మహమ్మారి సమయంలో కనీస రక్షణ పరికరాలు, మాస్కులు కావాలని కోరినందుకు డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై అవమానించారని గణబాబు ఆరోపించారు. ఒక గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న దళిత వైద్యుడిని పోలీసులతో కొట్టించి, మానసిక రోగిగా ముద్రవేసి ఆసుపత్రికి తరలించారని మండిపడ్డారు. ఆ మానసిక క్షోభే చివరకు ఆయన మరణానికి కారణమైందని పేర్కొన్నారు. గత టీడీపీ పాలనలో నమోదైన దాడులతో పోలిస్తే వైసిపి హయాంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఎమ్మెల్యే ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం గత పాలనలో 8 వేలకుపైగా కేసులు నమోదైతే, వైసిపి ప్రభుత్వ కాలంలో అవి దాదాపు 57 వేల వరకు పెరిగాయని చెప్పారు. ఐదేళ్లలో 200 మందికి పైగా దళితులు హత్యలకు గురయ్యారని పేర్కొన్నారు.

దళిత మహిళలపై దాడులపై ఆందోళన

ఎన్‌సీఆర్‌బీ నివేదికలను ప్రస్తావిస్తూ, దళిత మహిళలపై అత్యాచారాలు, వేధింపుల కేసుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందంజలో నిలిచిందని గణబాబు విమర్శించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న దారుణ ఘటనలను ప్రస్తావిస్తూ, దళిత మహిళల భద్రత పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గత ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించిందని గణబాబు ఆరోపించారు. వేల కోట్ల రూపాయల నిధులు లక్ష్యానికి అనుగుణంగా వినియోగించకపోవడంతో దళిత యువత ఉపాధి అవకాశాలు, బ్యాంకు సబ్సిడీ రుణాలు కోల్పోయారని అన్నారు. అధికారులపై దాడులు జరిగాయని ఆరోపణ

దళిత వర్గాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు కూడా వైసిపి హయాంలో రక్షణ లేకుండా పోయారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పలువురు అధికారులపై జరిగిన దాడులు, అవమానాలను ఉదాహరణలుగా ప్రస్తావిస్తూ, అధికార యంత్రాంగంపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే దళితుల పట్ల ప్రేమ చూపిస్తూ, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని నిర్లక్ష్యం చేశారని గణబాబు ఆరోపించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, వారి ఆత్మగౌరవం, భద్రత, సంక్షేమాన్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో దళితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని గణబాబు భరోసా ఇచ్చారు. డాక్టర్ సుధాకర్ వంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటపోలమ్మ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీల సమ్మె

**రెండు నెలలుగా జీతాలు లేక రోడ్డున పడిన కుటుంబాలు!**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 21:** చింతపల్లి సివిల్ సప్లై గోదాంలో హమాలీలుగా పనిచేస్తున్న 17 మంది కార్మికులకు గత మార్చి, ఏప్రిల్ నెలల జీతాలు ఇంకా చెల్లించకపోవడంతో గురువారం హమాలీలు బంద్‌కు దిగారు. మేస్త్రి సత్తిబాబు ఆధ్వర్యంలో కార్మికులు గోదాం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హమాలీలు మాట్లాడుతూ.. పలుమార్లు సంబంధిత అధికారులను కలిసి సమస్యను వివరించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని ఆరోపించారు. రెండు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రోజువారీ కూలీతోనే కుటుంబాలను పోషిస్తున్న తమ పరిస్థితిని అధికారులు అర్థం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, నిత్యావసర ఖర్చులు నిర్వహించడం భారంగా మారిందని, అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. జీతాలు రాకపోవడంతో కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రెండు నెలల పెండింగ్ జీతాలను విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీతాలు చెల్లించే వరకు గోదాంలో పనులను బహిష్కరిస్తూ బంద్ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని హమాలీలు కోరుతున్నారు.

## వలసగెడ్డలో 'పీఎం జనభాగీదారి అభియాన్' కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 21:**జీకే వీధి మండలం దుప్పులవాడ గ్రామ సచివాలయ పరిధిలోని వలసగెడ్డ గ్రామంలో 'పీఎం జనభాగీదారి అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తున్న 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్' (అభా) హెల్త్ కార్డుల ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం పొందవచ్చని వివరించారు. ప్రస్తుతం ఎండ తీవ్రత, ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గ్రామస్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీలేరు ప్రాథమిక ఆరో?య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఓ. శ్రీసాగర్, సీలేరు ప్రభుత్వ హోమియో వైద్యాధికారిణి డాక్టర్ బి. సృజనరాయ్, హెల్త్ సూపర్వైజర్ ఎన్. త్రినాథ్, హెల్త్ అసిస్టెంట్ పి. రాజుబాబు, ఏఎన్ఎమ్ కె.వి.ఎన్. కుమారి పాల్గొన్నారు. అలాగే దుప్పులవాడ స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఎం. రాజేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి. కుసుమరాణి, మహిళా పోలీస్ పి. ఈశ్వరి, వెటర్నరీ అసిస్టెంట్ జె. బాలమురళీకృష్ణతో పాటు ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణ పుష్కల అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రూ.1 లక్ష విరాళం

**పాడేరు, పెన్ పవర్, మే 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం పాడేరు ప్రధాన కేంద్రంలోని పూర్ణ పుష్కల అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర కొప్పుల వెలమ సంఘం చైర్మన్ పీవీజీ కుమార్ దంపతులు రూ.1 లక్ష విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు చేతుల మీదుగా అందించారు.

ఈ సందర్భంగా పీవీజీ కుమార్ మాట్లాడుతూ, "ఈరోజుల్లో బడికి, గుడికి భూములు ఇచ్చిన చరిత్ర కొట్టగుల్లి వంశానికి మాత్రమే ఉంది. ఆలయ నిర్మాణం కోసం మీ తల్లిదండ్రులు, కుటుంబీకులు ఎంతో విలువైన భూమిని కేటాయించడం అభినందనీయం. ఒక సెంటు భూమి ఇవ్వడానికే వెనుకాడే ఈ కాలంలో విస్తారమైన భూమిని ఆలయానికి ఇవ్వడం గొప్ప విషయం" అని అన్నారు.

ఆలయ అభివృద్ధి కోసం స్వయంగా సహకారం అందిస్తూ, పలువురు ప్రముఖులను సంప్రదించి విరాళాలు సమీకరిస్తూ ఆలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని కొట్టగుల్లి సుబ్బారావును అభినందించారు. ప్రస్తుతం పాడేరు అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం కొట్టగుల్లి సుబ్బారావు, నూతన కార్యవర్గం, భక్తుల కృషేనని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఆలయం ఏజెన్సీ ప్రాంతంలోనే ప్రసిద్ధ దేవాలయంగా రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పి. గోవింద్, చీడికాడ మాజీ జడ్పీటీసీ సత్యవతి, మార్కెట్ డైరెక్టర్ బురెడ్డి నాగేశ్వరావు, ఆలయ కమిటీ సెక్రటరీ అనిల్, రొబ్బి రాము, కోశాధికారి ఆది, దాము, ప్రచార కార్యదర్శి వర్మ, ప్రధాన అర్చకులు ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా గణపతి శర్మ ప్రమాణ స్వీకారం.



**టెక్కలి, పెన్ పవర్ మే 21** : సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యునిగా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండల కేంద్రానికి చెందిన సుసరాపు గణపతి శర్మ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. సింహాచలంలో ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ఆన్లైన్లో జూమ్ ద్వారా ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సభ్యులకు సందేశం ఇచ్చారు. ఈ ప్రమాణ స్వీకారం అశేష భక్త జనుల హర్షాలతో సింహాచలం దేవాలయం మారు మ్రోగింది. ఈ సందర్భంగా గణపతి శర్మ మాట్లాడుతూ అశోక్ గజపతిరాజు వంటి యోధాన యోధుల మధ్య తాను ఒక సభ్యుడిగా ఉండడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ఇది దైవ కృప అని గణపతి శర్మ స్పష్టం చేశారు. గణపతి శర్మ ప్రమాణ స్వీకారం పట్ల కోటబొమ్మాళి ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ నిషాశీతి

**పాడేరు, పెన్ పవర్, మే 21:** జిల్లాలోని అన్ని గ్రామాల్లో వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య రాకూడదని స్పష్టం చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని ఆదేశించారు.

గ్రామాల్లో చెడిపోయిన చేతిపంపులు, మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయించి పునరుద్ధరించాలన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కొయ్యూరు మండలంలో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున ఆ మండల ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగునీటి సమస్యలపై ఫిర్యాదులు రాకుండా జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన అధికారులు గ్రామస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అందుబాటులో ఉండాలని తెలిపారు.

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల ప్రాథమిక బాధ్యత అని, నిధులకు కొరత లేదని, అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి సమస్యలను అధిగమించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, జిల్లా రెవెన్యూ అధికారి ఎఫ్ఏసి ఎంవీఎస్ లోకేశ్వరావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఈఈ నాగేశ్వరావు, డ్వామా పీడీ విద్యాసాగరావు, డీఎల్పీఓ పీఎస్ కుమార్, పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమతుల్యంగా ఎరువులను వినియోగించుకోవాలి



**టెక్కలి,పెన్ పవర్ మే 21 :** వచ్చే ఖరీఫ్ సీజన్ లో రైతన్నలు సమతుల్యంగా ఎరువులను వినియోగించుకోవాలని తీర ప్రాంత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త కిరణ్ గాంధీ అన్నారు. నందిగాం మండలం నౌగాం రైతు సేవా కేంద్రంలో వ్యవసాయాధికారి పి. శ్రీకాంత్ వర్మ అధ్యక్షతన గురువారం జరిగిన మేరాగావ్ మేరా గౌరవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పచ్చి రొట్టను ఎరువులుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్యామ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వడగాల్పులపై అప్రమత్తం

**విశాఖ కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21:** జిల్లాలో తీవ్ర వడగాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సహాయం అందించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టి హెల్ప్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజలు వడదెబ్బ, ఎండ వేడిమి కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు లేదా అత్యవసర పరిస్థితుల్లో 0891-25901 00, 0891-2590102 ఫోన్ నంబర్లను సంప్ర దించి సహాయం పొందవచ్చని అధికారులు తెలిపారు. డీపీఎం గోవిందు ఆధ్వర్యంలో ప్రత్యేక సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, విన తులను స్వీకరిస్తారని వెల్లడించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్ మరియు ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలుపై సమీక్షించారు. రాబోయే వారం రోజుల పాటు జిల్లాలో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉండే అవకాశముందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో భాగంగా వెంటనే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయగా, మధ్యాహ్నానికే అధికారులు సేవలను ప్రారంభించి ప్రజలకు హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు.

# దొడ్డికొండలో జన్ భాగీదారి అభియాన్ కార్యక్రమం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 21:**జన్ భాగీదారి అభియాన్ కార్యక్రమంలో భాగంగా జీకే వీధి మండలంలోని దామనపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి బిహెచ్‌వీ రమణబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపు, సికిల్ సెల్ అనీమియా పరీక్షలు, ఐసీడీఎస్ స్టాల్, ఆధార్ నమోదు కేంద్రం, పీఎం జన్మన్ హౌసింగ్ రిజిస్ట్రేషన్, జనధన్ బ్యాంకు ఖాతాల ప్రారంభం, పీఎం ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల నమోదు, వందన్ వికాస్ కేంద్రం, అభా హెల్త్ కార్డుల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామస్థుల సమస్యలను తెలుసుకుని అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, గృహ నిర్మాణ శాఖ ఏఈ లక్ష్మీ విమల, ఐసీడీఎస్ సూపర్వైజర్ మోహిని, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సెగ్గే సూరి బాబు, చిట్టి పడాల్ తదితరులతో పాటు వివిధ శాఖల మండల అధికారులు, కూటమి నాయకులు, పేసా కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## విశాఖ ఉక్కు అభివృద్ధిపై కలెక్టర్ ఆర్ఐఎన్ఎల్ సీఎండీ చర్చలు



**విశాఖ, పెన్ పవర్, మే 21 :** జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ గురువారం విశాఖ ఉక్కు కర్మాగారా న్ని సందర్శించి, ఆర్ఐ ఎన్ఎల్ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎన్.వి.ఎస్. ప్రభాకర్‌ను మర్యా దపూర్వకంగా కలిశారు. ఇటీ వల సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాక ర్‌కు కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపా రు.ఈ సందర్భంగా విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధి, పారిశ్రామిక విస్తరణ, స్థానిక ఉపాధి అవకాశాల పెంపు, స్టీల్‌ప్లాంట్ పరిపాలనా వ్యవహారాలు మరియు భవిష్యత్ అభివృ ద్ధి ప్రణాళికలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించి నట్లు సమాచారం.

జిల్లా అభివృద్ధిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొనగా, పరిశ్రమ పురోగ తికి అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

## "మోసగాళ్లు మోసం చేస్తూనే ఉంటారు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి"

- భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు వ్యాఖ్యలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 21:** మోసగాళ్లు ఎప్పటికప్పుడు మోసం చేస్తూనే ఉంటారని, ప్రజలు మాత్రం అప్రమత్తంగా ఉండాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. భరోసా పార్టీ అధ్యక్షుడు అభినయ్ దర్శన్‌పై జరిగినట్లు ప్రచారంలో ఉన్న దాడి ఘటనపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ.. భౌతిక దాడి జరిగినట్లు వార్తలు రావడంతో ప్రజలు తొలుత స్పందించడం సహజమేనని, అయితే రాజకీయ కక్షలు, మత విద్వేషాలకు దూరంగా ప్రశాంతంగా ఉండే మన్యప్రాంతంలో ఇలాంటి ఘటన జరిగిందన్న విషయాన్ని మొదటి నుంచే తమ పార్టీ నమ్మలేదన్నారు.గతంలో ఈ ప్రాంతంలో రాజకీయ నాయకులపై మావోయిస్టుల దాడులు జరిగిన సందర్భాలు ఉన్నప్పటికీ, రాజకీయ ప్రత్యర్థులు పరస్పరం దాడులు చేసుకున్న ఘటనలు లేవన్నారు. పాడేరు ఎమ్మెల్యే అనుచరుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయని అభినయ్ దర్శన్ చేసిన ఆరోపణలను తెలిసిన వారు నమ్మరని పేర్కొన్నారు.తాను కూడా పలుమార్లు రాజకీయ విమర్శలు చేసినప్పటికీ, ప్రజాప్రతినిధులు ఎప్పుడూ వ్యక్తిగతంగా బెదిరించిన సందర్భం లేదని చెప్పారు. మన్యంలో హిందూ, క్రైస్తవ, ముస్లిం మతాలకు చెందిన ప్రజలు పరస్పర సహకారంతో శాంతియుతంగా జీవిస్తున్నారని, మత విద్వేషాలకు తావు లేదన్నారు.ఆదివాసీ హక్కులు, చట్టాలను ఉల్లంఘించే వారిపైనా ఇక్కడ ఎప్పుడూ హింసాత్మక ఘటనలు జరగలేదని తెలిపారు. ఇలాంటి ప్రశాంత వాతావరణంలో భరోసా పార్టీ లేదా మతం పేరుతో సానుభూతి పొందేందుకు డ్రామాలు ఆడటం హేయమైన చర్య అని విమర్శించారు.పాదయాత్ర నిర్వహించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని, అయితే ఎటువంటి అనుమతులు లేకుండానే అభినయ్ దర్శన్ 16 రోజుల పాటు ఏజెన్సీలో తిరిగారని ఆరోపించారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోకి వచ్చే వ్యక్తుల వివరాలు అధికారులకు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అభినయ్ దర్శన్‌ను నమ్మి సహకరించిన కొంతమంది ఆదివాసీలు ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆయనకు ఆశ్రయం కల్పించిన గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. ఈ ఘటనతో క్రైస్తవ సోదరులు కూడా నిరాశకు గురయ్యారని పేర్కొన్నారు.పాస్టర్లు ఇకనైనా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏజెన్సీలో ఉన్న పాస్టర్లలో ఎక్కువమంది ఆదివాసీలేనని, ఆదివాసీ హక్కులు, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మొట్టడం రాజబాబు సూచించారు.

## ఈగల్ సేల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం



**పాడేరు, పెన్ పవర్, మే 21:** ఈగల్ సెల్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం పాడేరులో నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ, అటవీ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి.

గంజాయి సాగు, అక్రమ రవాణా నిరోధంలో అటవీశాఖ కీలకపాత్ర పోషిస్తోందని అధికారులు తెలిపారు. అమ్మకం వల్ల వ్యక్తికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా డ్రగ్స్ హాని కలిగిస్తాయని వివరించారు. 1972 ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

పాడేరు అర్బన్ లైన్ వారు పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చే డబ్బుతో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు వెళ్తున్నాయని, అందుకే యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.

ఎన్ డి పి ఎస్ యాక్ట్ 1985 సెక్షన్ 47 గురించి వివరించి, డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణాపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని, యువత డ్రగ్స్ వలలో పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ అధికారులు, అటవీశాఖ డీ ఫ్ ఓ కుమారి కె. ఉమామహేశ్వరి, జిల్లా సబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకార భరోసా ఎగవేతపై 23న వైసీపీ ధర్నా



- జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ నిరసనకు
- వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21:** మత్స్యకార భరోసా పథకంలో అర్హులైన లబ్ధిదా రులను తొలగిస్తూ ప్రభుత్వం అన్యాయం చే స్తోందని ఆరోపిస్తూ మే 23న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద దక్షిణ వైసీపీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ప్రకటించారు. ఈ నిరసన కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణుల కు ఆయన పిలుపునిచ్చారు.గురువారం ఉదయం ఆసీలమెట్టలోని వైసీపీ కార్యాలయం లో దక్షిణ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లా డిన వాసుపల్లి గణేష్ కుమార్, ఎన్నికల ముం దు మత్స్యకారులకు హామీలు ఇచ్చిన చంద్ర బాబు ప్రభుత్వం ఇప్పుడు భరోసా నిధుల పంపి ణీలో అర్హులను తొలగిస్తూ మోసం చేస్తోందని విమర్శించారు.మత్స్యకారులు కూడా రైతులతో సమానంగా వ్యవసాయ రంగానికి చెందినవారే నని పేర్కొంటూ, కరెంటు బిల్లులు ఎక్కువగా రావడం లేదా సొంత ఇల్లు ఉండడం వంటి కారణాలతో భరోసా జాబితా నుంచి పేర్లు తొల గించడం దారుణమన్నారు. మత్స్యకార భరోసా నిధుల్లో సగం ఎక్కడికి వెళ్లిపోయాయో ప్రభు త్వం శ్వేతపత్రం విడుదల చేసి వెల్లడించాలని డిమాండ్ చేశారు.నష్టాల్లో ఉన్న బోటు యజ మానులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరిన ఆయన, గంగపుత్రులకు అన్యాయం చేస్తే వైసీపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి మ త్స్యకార భరోసా అందే వరకు పోరాటం కొనసా గిస్తామని స్పష్టం చేశారు.

దక్షిణ నియోజకవర్గంలోని 14 వార్డుల నుంచి భారీగా జనసమీకరణ చేసి, ఈ ధర్నా ద్వారా ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేయాలని పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు. అలాగే వైసీపీ క్యాడర్ రిజిస్ట్రేషన్ ఓటీపీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షరీఫ్, జిల్లా జనరల్ సెక్రటరీ గనగల రామరాజు, వార్డ్ అధ్యక్షుడు నీలపు సర్వేశ్వరరెడ్డి, పీతల వాసు, దొడ్డి బాపు ఆనంద్, ముత్తాబత్తుల రమేష్, అలుపన కనక రెడ్డి, గురజారపు రవి, భీశెట్టి ప్రసాద్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుల శ్యామ్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ గుమ్మడి చంద్రమౌళి, సోషల్ మీడియా అధ్యక్షుడు బేవార మహేష్, నాగవం శం అధ్యక్షుడు జగదీష్, స్టూడెంట్ విభాగం నాయకుడు మౌళి తదితరులు పాల్గొన్నారు.

## దారకొండ ఘాట్ రోడ్డులో వాహనం బోల్తా ఒకరికి తీవ్ర గాయాలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 21:**జీకేవీధి మండలం దారకొండ ఘాట్ రోడ్డులో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు పాల ప్యాకెట్లను తరలిస్తున్న బొలెరో పికప్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాద సమయంలో వాహనంలో ముగ్గురు ప్రయాణిస్తుండగా, వారిలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం.దారకొండ ఘాట్ రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## సింహాచలం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా జ్ఞానేశ్వరి బాధ్యతల స్వీకరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 21:**ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా చల్లంగి జ్ఞానేశ్వరి బాధ్యతలు స్వీకరించారు.గిరిజన మహిళ అయిన జ్ఞానేశ్వరి గత 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా, వివిధ హోదాల్లో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధికి అందించిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఆమెను సింహాచలం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు గురువారం ఆలయ ధర్మకర్త, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు వర్చువల్ విధానంలో సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ అరకు పార్లమెంటరీ నియోజకవర్గ కార్యనిర్వాహక సభ్యుడు గొర్లె వీరవెంకట్ జ్ఞానేశ్వరిని సత్కరించి అభినందించారు.

## సి పి ఎల్ క్రికెట్ టోర్నీ విజేతగా గొల్లవానిపేట



**టెక్కలి, పెన్ పవర్ మే 21 :** కోటబొమ్మాళి మండలం చిన్న హరిశ్చంద్రపురం లో గత 30 రోజులుగా జరుగుతున్న సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. ఆఖరి రోజు గురువారం ఫైనల్ మ్యాచ్ చిన్న హరిశ్చంద్రపురం బి గొల్లవానిపేట మధ్య జరిగింది. గొల్లవానిపేట జట్టు 79 రన్స్ తేడాతో విజయం సాధించారు. చిన్న హరిశ్చంద్రపురం 69 రన్స్ తో రన్నర్ సాధించారు. విజేతలకు హరిశ్చంద్రపురం

మాజీ సర్పంచ్ ఉప్పాడ జయరాం, శ్రీకాకుళం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, సిపిఎల్ బ్యాచ్ చేతుల మీదుగా ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా జయరాం, తిరుమల రావు మాట్లాడుతూ శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఇటువంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. వేసవి కాలంలో నిర్వహించే ఇటువంటి క్రీడలు వడదెబ్బలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిర్వహించాలని సూచించారు. నిర్వాహకులు ఆఖరి రోజున సుమారు 500 మంది క్రీడాకారులు, ప్రేక్షకులకు భోజన సౌకర్యాలు కల్పించారు.

## డాక్టర్ సుధాకర్ వర్ధంతి సందర్భంగా టిడిపి శ్రేణులు ఘన నివాళులు





**కూర్మన్నపాలెం: పెన్ పవర్,మే21:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు హాస్పిటల్ లో దళిత డాక్టర్ సుధాకర్ వర్ధంతి సందర్భంగా అగనంపూడి ఏరియా హాస్పిటల్ లో గాజువాక నియోజకవర్గం డాక్టర్ సెల్ ప్రెసిడెంట్ తాతాజీ ఆధ్వర్యంలో నివాళులర్పించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ సుధాకర్ కరోనా టైములో ప్రజల కోసం మాస్కులు సరైన వైద్యం అందించడం లేదని ప్రశ్నించినందుకు ఆయన్ని మానసికంగా హింసించి హత్య చేశారని ఇలాంటి దాడులు ఏ డాక్టర్ పైన కూడా జరగకూడదని ఖండించారు . కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ డాక్టర్లు, నర్సులు, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు , బలిరెడ్డి సత్యనారాయణ, హాస్పిటల్ డైరెక్టర్స్ డొక్కా రమేష్, కోసూరు తాతారావు, వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, శీరంశెట్టి బాబ్జి, గొల్లవిల్లి నూకరాజు, కసిపల్లి శ్రీను, కొర్రాయి జగదీష్,ఉరికూటి అప్పలరాజు, ఉరికూటి నూకరాజు, గాజువాక మహిళా ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, 79 వ వార్డు మహిళా అధ్యక్షురాలు గలా గల్లా హనిత, మహిళ జనరల్ సెక్రెటరీ శిరీష, పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటశీతో కాలుష్యంపై సమర శంఖం




**గాజువాక:పెన్ పవర్,మే21:**కాలుష్యం నుంచి ప్రజల్ని కాపాడాలని ప్రజా సంఘాలు కోరాయి.ఈ మేరకు పెదగంట్యాడ పరిధి సమతానగర్ సామాజిక భవనశీ వద్ద వార్వా నివాస్,వాయిస్ ఆఫ్ గాజువాక,జనవిజ్ఞాన వేదిక,సమతానగర్ అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.అసోసియేషన్ అధ్యక్షుడు బి.హిమంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమల వలన పెరుగుతోన్న కాలుష్యశీతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అయినప్పటికీ ప్రజా ప్రతినిధులు,అధికారులకు ఏమాత్రం చలనం కలగలేదన్నారు.గంగవరం పోర్టు,స్టీల్ ప్లాంట్ ల నుంచి వెలువడుతోన్న కాలుష్యంపై ఐక్య పోరాటం ద్వారా ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.ప్రజా పోరాటం ఫలితం గానే అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రక్రియ ఆగింది అని అన్నారు.అదే పోరాట స్ఫూర్తితో కాలుష్యంపై సమర శంఖం పూరిస్తామని చెప్పారు.ఇందుకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, కాలుష్య రహిత గాజువాక ఏర్పాటులో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ గాజువాక అధ్యక్షుడు చిక్కా సత్యనారాయణ,చైర్మన్ టివి నాగేశ్వరరావు,వార్వా నివాస్ ప్రతినిధి త్రినాధస్వామి,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వాసవి సేవా సంఘం ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయం....

- నిరుపేదలకు చీరలు,దుప్పట్లు పంపిణీ.....
- అమ్మ వాసవి సేవా సంఘానికి సహకరించి, ప్రోత్సహించాలి.....
- నర్సీపట్నం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తమరాన ఎర్రన్నాయుడు.....




**నాతవరం,పెన్ పవర్ (మే 21)**అమ్మ వాసవి సేవ సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని నర్సీపట్నం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఎర్రంనాయుడు పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన నాతవరంలో అమ్మ వాసవి సేవ సంఘం అధ్యక్షులు ఇటంశెట్టి అక్కయ్యమ్మ,కార్యదర్శి పేరూరి రాయుడు (బుల్లి దొర) ఆధ్వర్యంలో పేదలకు,వృద్దులకు దుప్పట్లు,చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రంనాయుడు మాట్లాడుతూ సుమారు ఆరు సంవత్సరములు నుండి అమ్మా వాసవి సేవ సంఘం ద్వారా నాతవరం మండలం లో గల అన్ని గ్రామాలలో నిరుపేదలైన వృద్దులు,మహిళలు,వికలాంగులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నారని అన్నారు.అంతేకాకుండా పేద విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు అందజేయడమే కాకుండా అన్నదానం కూడా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ విధంగా ఆరు సంవత్సరముల నుండి ఈ అమ్మ వాసవి సేవా సంఘం ద్వారా సామాజిక సేవ చేయడం అంత ఆశమాషి కాదని,దానికి ఎంతో దయ గుణం,ఓపిక, పేదవారికి సేవ చేయాలని దృఢ సంకల్పం ఉంటే తప్ప ఇటువంటి సేవ కార్యక్రమాలు నిర్వహించడం చాలా కష్టమని ఆయన అన్నారు.అమ్మ వాసవి సేవా సంఘం ద్వారా అధ్యక్ష, కార్యదర్శులు చేస్తున్న సేవలకు మేము అండగా ఉంటూ సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమని "దానాలన్నింటికన్నా అన్నదానం మిన్న" అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని అటువంటి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నందుకు మనందరం సహకరించి ఇటువంటి కార్యక్రమాలు చేసేందుకు ప్రోత్సహించాలని తెలిపారు.అనంతరం ఎర్రంనాయుడు తో పాటు ప్రముఖుల చేతులు మీదుగా పేదలకు దుప్పట్లు,మహిళలకు చీరలు పంపిణీ చేశారు.అనంతరం వచ్చిన పెద్దలు, నాయకులు కు అమ్మా వాసవి సేవా సంఘం అధ్యక్ష,కార్యదర్శ లు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు,నేతల విజయ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రత్న భరత్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు రాజాన దేవి,బిజెపి జిల్లా కార్యదర్శి పల్లా రమణ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు వెలగా జగన్నాథం, అరవింద రాజుఏవో పార్ధసారథి,మండల బిజెపి మాజీ అధ్యక్షులు చుక్కల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




# ఏనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**రోజు సుమారు వంద కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయాలి**

**విశాఖ తూర్పు,పెన్ పవర్, మే 21:** జీవీఎంసీ పరిధిలో ప్రతిరోజు సుమారు 100 కుక్కలకు ఆపరేషన్లు చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ సిటీ వెటర్నరీ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ను ఆదేశించారు.గురువారం ఆయన తూర్పు జోన్ ఆరిలోవ లో గల ఎ బి సి ( ఏనిమల్ బర్త్ కంట్రోల్) కేంద్రాన్ని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ తో కలిసి సందర్శించారు.

ఈ సందర్శనలో జీవీఎంసీ కమిషనర్ ఆరిలోవ ఎబిసి సెంటర్ ను పరిశీలించారు. అక్కడ వాల్ మౌంటెడ్ కెనల్స్ లో కుక్కలను పరిశీలించి, వాటి షెల్టర్ కోసం సిద్ధం చేస్తున్న బాక్స్ కెనల్స్ ను కూడా పరిశీలించారు. అనంతరం కుక్కలకు ఆపరేషన్ చేసే థియేటర్ ను పరిశీలించి రోజుకి ఎన్ని ఆపరేషన్స్ జరుగుచున్నాయి ఎంత మంది డాక్టర్లు ఆపరేషన్ నిర్వహిస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకుని ఆపరేషన్ చేసే ప్రక్రియను అక్కడ ఉన్న సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అనకాపల్లి, ఆరిలోవ, నరవ, కాపులప్పాడ లో గల నాలుగు ఎ బి సి ( ఏనిమల్ బర్త్ కంట్రోల్) కేంద్రాలలో రోజుకు సుమారు 65 నుండి 70 కుక్కలకు ఆపరేషన్ చేయడం జరుగుతుందని, వీటి సంఖ్యను 100 కు పెంచాలని జీవీఎంసీ కమిషనర్ సిటీ వెటర్నరీ అధికారిని ఆదేశించారు. పట్టుకున్న కుక్కను ఎన్ని రోజులలో డాగ్ సెంటర్లో ఉంచుతారని కమిషనర్ ఆరా తీయగా పట్టుకున్న డాగ్ ను ఒక్కరోజు ఉంచి ఆరోగ్యం గా ఉన్న పిదప ఆపరేషన్ చేసి ఎడమ చెవికి నాచ్ వేసి మూడు నాలుగు రోజులు పాటు ఉంచి వాటికి ఆహారం రెండు పూటలా పెట్టడం జరుగుతుందని,తదుపరి యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేసిన పిదప కుక్కను ఏ ప్రాంతం నుండి తీసుకొచ్చామో అదే ప్రాంతాల్లో వదిలిపెట్టడం జరుగుతుందని కమిషనర్ కు సిటీ వెటర్నరీ అధికారి తెలిపారు. ఆరిలోవ, నరవ సెంటర్లలో మరిన్ని ఆపరేషన్లు చేసేందుకు అవసరమయ్యే చర్యలు తో పాటు స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి దానిని జీవీఎంసీలోని (సిఓసి) సిటీ ఆపరేషన్ సెంటర్ కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. వీధులలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువులను పట్టుకొని వాటికి ఆహారం, నీరు అందించాలని అలాగే పశువుల యజమానులు నిబంధనల ప్రకారం జరిమానా విధించి వారికి అప్పజెప్పాలన్నారు. పశువుల సంరక్షణార్థం వాటికి అవసరమకు షెల్టర్లను ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేయాలని వాటి నిర్వహణకు సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న జైన్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ వారిని సంప్రదించి తగిన చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు.నగరంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పశు సంచార నియంత్రణకు చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# డాక్టర్ సుధాకర్ వర్ధంతి భారీ కేండిల్ ర్యాలీ

**దళితులపై అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే గణబాబు స్పష్టం**




**ములగాడ, పెన్ పవర్, మే 21 :**విశాఖపట్నం నగరంలోని మల్కాపురం ఏడు గుల్ల కూడలి వద్ద దివంగత డాక్టర్ సుధాకర్ వర్ధంతి సందర్భంగా పారిశ్రామిక ప్రాంత దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం భారీ కేండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ సుధాకర్‌కు నివాళుల ర్పించారు.ర్యాలీ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే గణబాబు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డాక్టర్ సుధాకర్ చిత్రపటానికి పూల మాల సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. దళిత నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి కేండిల్ ర్యాలీలో పాల్గొన్నారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడు తూ, కరోనా సమయంలో ప్రజల సేవలో నిలిచిన డాక్టర్ సుధాకర్ కనీస రక్షణ సామగ్రి కోరినందుకే గత వైసీపీ ప్రభుత్వం వేధింపులకు గురిచేసిందని ఆరోపించారు. ఒక దళిత వైద్యు డిని మానసిక రోగిగా ముద్ర వేసి అవమానించ డం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆ సంఘట నలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో మచ్చగా నిలిచిపోయాయని విమర్శించారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం జరిగే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. దళితుల హక్కులను హరించే శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత దళిత సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ సుధాకర్‌కు రాష్ట్ర ఎస్ . సి సెల్ అధికార ప్రతిని ధి నీలాపు జోగి, టి .చైతన్య, శ్రీధర్, పి కార్తీక్, ఈశ్వరరావు, కిషోర్ శంకర్ ఘన నివాళులు అర్పించారు.

# డాక్టర్ సుధాకర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు

- జగన్ ప్రభుత్వ వేధింపుల వల్లే డాక్టర్ సుధాకర్ మృతి చెందారని విమర్శ






**ఆత్రేయపురం పెన్ పవర్ మే 21:**ఆత్రేయపురం మండలం తాడి పూడి గ్రామంలో గురువారం వంతెన వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలంగి రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కరోనా సమయంలో మాస్కులు, పీపీఈ కిట్లు కోరినందుకే డాక్టర్ సుధాకర్‌ను అప్పటి జగన్ ప్రభుత్వం వేధించిందని ఆరోపించారు.

ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, అనంతరం డాక్టర్ సుధాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని, దళిత సంక్షేమ పథకాలను రద్దు చేసి అన్యాయం చేశారని విమర్శించారు.అలాగే అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని తిరిగి అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.

# జీవ వైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకం

**అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రదానం**




**కాకినాడ, మే 21 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి, అమరావతి,జిల్లా గ్రంథాలయ సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం--2026 సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన,క్విజ్ పోటీల విజేతలకు గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయం, మెయిన్ రోడ్, కాకినాడలో ఘనంగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వర రాజు వర్మ (సాయిబాబు రాజు) మాట్లాడుతూ జీవ వైవిధ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి సంపదలను కాపాడుకోవడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్.ఏ.సీ) పి. నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు.పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతాభావం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.జీవ వైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమం లో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాయాధికారి ఇన్‌చార్జ్ కె.కిషోర్, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం.శ్రావ్య,గ్రంథాలయ సిబ్బంది ఎ.వి.ఎస్. నాగేంద్ర కుమార్,ఎన్.వి.ఎస్. ఫణీంద్ర కుమార్,టి.వీర్రాజు, జి.దుర్గాప్రసాద్,వి.అరుణ, ఎస్.రాజు,టి.సాయి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.అలాగే 98 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# "ఆపరేషన్ క్లీన్ స్వీప్" విజయవంతం చేయాలి

**విజిబుల్ క్లీన్ సిటీ లక్ష్యంగా అధికారులకు అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్ ఆదేశాలు**





**కాకినాడ, మే 21 పెన్ పవర్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" మరియు స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పరిశుభ్రత ప్రజలకు స్పష్టంగా కనిపించేలా "విజిబుల్ క్లీన్ సిటీ" లక్ష్యంతో ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రధాన రహదారులు, కాలనీలు,మార్కెట్ ప్రాంతాలు, డ్రైనేజీలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హోటళ్లు,సినిమా థియేటర్లు,ఆసుపత్రుల వద్ద అధికంగా వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నందున ఆయా యాజమాన్యాలు చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు.తడి,పొడి వ్యర్థాలను వేరు చేసి ప్రత్యేక ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం,చెత్తను వేర్వేరు వాహనాల ద్వారా తరలించడం, ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా నేరుగా డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే నగరంలోని సీటీఎస్ బిన్లు, పబ్లిక్ టాయిలెట్లు, కమ్యూనిటీ టాయిలెట్లు ప్రజలకు ఉపయోగపడే విధంగా పరిశుభ్రంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ఫీల్డ్ సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహించి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందించాలని సూచించారు.స్వచ్ఛ సర్వేక్షణలో మెరుగైన ర్యాంకులు సాధించేందుకు ఇంజినీరింగ్,పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు.నగర పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని,పరిశుభ్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.సమావేశంలో ఘన వ్యర్థాల నిర్వహణ,పారిశుద్ధ్య చర్యలు, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణ, ప్రజారోగ్య పరిరక్షణ అంశాలపై విస్తృతంగా చర్చించారు.కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్.ఈ. పి. వెంకట్రావు, ఏసీపీ డి.శ్రీనివాసరావు,ఈఈ కనకారావు, ఇంజినీరింగ్,పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాల సెక్షన్ హెడ్‌లు, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేపల సాగులో మెరుగైన నిర్వహణ పద్ధతులు -- సేంద్రియ ఇన్పుట్ల ప్రాధాన్యతపై అవగాహన





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 21:**చేపల సాగులో మెరుగైన నిర్వహణ పద్ధతులు -- సేంద్రియ ఇన్పుట్ల ప్రాధాన్యతపై అవగాహన పై డాక్టర్ ఎ. దేవివరప్రసాద్ రెడ్డీ
కృషి విజ్ఞాన కేంద్రం, డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్నగూడెం లోని మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ ఎ. దేవివరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, స్థిరమైన చేపల సాగు కోసం మెరుగైన నిర్వహణ పద్ధతులు అవలంబించడం ఎంతో అవసరం అని తెలిపారు. ముఖ్యంగా చెరువు/కుంటను సిద్ధపరిచే సమయంలో, అలాగే సాగు కాలంలో సేంద్రియ ఇన్పుట్లను ఉపయోగించుకోవాలని సూచించారు.

సేంద్రియ ఇన్పుట్ల ప్రాధాన్యత:
ప్రకృతి సిద్ధంగా చేపల పెరుగుదలకు ఉపయోగపడే ఫైటోప్లాంక్టన్ (మొక్కల ప్లాంక్టన్) మరియు జూప్లాంక్టన్ (జంతు ప్లాంక్టన్) సమృద్ధిగా ఉత్పత్తి కావాలంటే, రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఇన్పుట్లను వినియోగించాలి.

1. కంపోస్టు చెరువు దిగువన మట్టి సారవంతంగా మార్చడం, ప్లాంక్టన్ ఉత్పత్తిని ప్రోత్సహించడం వలన చేపలకు నాణ్యమైన సహజ ఆహారం లభిస్తుంది.
2. అజోల్లా: అతివేగంగా పెరిగే ఈ నీటి ఫెర్న్ ప్రోటీన్ సమృద్ధిగా కలిగి ఉండటంతోపాటు, నీటిలో నత్రజని స్థిరీకరణకు తోడ్పడి ప్లాంక్టన్ వృద్ధిని ఆధారం చేస్తుంది.
3. వర్మీకంపోస్టు : దీని ద్వారా నీటిలో సూక్ష్మ పోషకాలు లభించి, సూక్ష్మజీవుల చర్య పెరిగి మత్స్య సాగు ఉత్పత్తిలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తుంది.

ఈ సేంద్రియ ఇన్పుట్ల వలన చేపలు సహజంగా లభించే ఆహారాన్ని తీసుకుని, ఆరోగ్యంగా, వేగంగా ఎదుగుతాయని, అంతేకాక రుచిలోనూ గణనీయమైన మెరుగుదల ఉంటుందని డాక్టర్ రెడ్డి వివరించారు. వ్యవసాయ పంటల్లో ఎరువుల తగ్గింపు అవసరం. రైతులు తమ పొలాల్లో రసాయన ఎరువులు అతిగా ఉపయోగిస్తుండటం వలన నేల సారం క్రమేపీ తగ్గిపోతుందని, జల, వాయు కాలుష్యం పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. సాధ్యమైనంత వరకు సేంద్రియ ఎరువులను పచ్చిరొట్ట, కంపోస్టు) ప్రధానంగా వాడుకుంటూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవాలి.

సమీకృత వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం: వ్యవసాయ కార్యకలాపాల్లో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను సమర్థవంతంగా మరో భాగానికి ముడి సరుకుగా మార్చుకోవడమే స్థిరమైన అభివృద్ధికి మార్గమని డాక్టర్ రెడ్డి నొక్కి చెప్పారు. ఉదాహరణకు:

వ్యవసాయ పొలం నుండి వచ్చే చెత్త, పశువుల షెడ్ నుండి వచ్చే విసర్జిత పదార్థాన్ని వర్మీకంపోస్టుగా మార్చి చేపల చెరువు/పొలాల్లో ఉపయోగించుకోవచ్చు.

పొలం వ్యర్థాలతో అజోల్లాను పెంచి చేపలకు నేరుగా ఆహారంగా ఇవ్వవచ్చు / నీటిలో సేంద్రియ ఎరువుగా వాడుకోవచ్చు.

ఇలా సమీకృత వ్యవసాయ పద్ధతులు – అనేది తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడికి తోడ్పడటంతోపాటు పర్యావరణాన్ని కాపాడడంలోనూ కీలకం అన్నారు. చివరిగా డాక్టర్ ఎ. దేవివరప్రసాద్ రెడ్డి రైతులు, మత్స్యకారులు మెరుగైన నిర్వహణా పద్ధతులను అనుసరించి, సేంద్రియ వనరులను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తి, పర్యావరణ హితం, సుస్థిర ఆదాయం లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.


# తీవ్రమైన కాలేయ వ్యాధులకు కాలేయ మార్పిడితో మెరుగైన జీవన సాఫల్యం

**యశోద హాస్పిటల్ లివర్ వ్యాధుల నిపుణులు డాక్టర్ పార్థసారథి**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 21:**మారిన నేటి ఆధునిక యాంత్రిక యుగంలో ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు, ఊబకాయం , జన్యుపరమైన లక్షణాలతో కాలేయ వ్యాధులు ప్రబులుతున్నాయని సికింద్రాబాద్ యూనిట్ యశోద హాస్పిటల్ లివర్ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ పి పార్థసారథి తెలిపారు. అధిక శాతం కాలేయ వ్యాధులు మద్యపాన సేవనం ,అధిక ఒత్తిడి, శారీరక వ్యాయామం లేకపోవడం, ఊబకాయం, తదితర కారణాల రీత్యా లివర్ వ్యాధుల రోగులు పెరుగుతున్నారన్నారు. స్థానికంగా ఒక హోటల్లో గురువారం మీడియా సమావేశంలో డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ, చాలా వరకు కాలేయ వ్యాధులను చివరి దశలో రోగులు గుర్తించడం జరుగుతుందని, అప్పటికే కాలేయం పూర్తిస్థాయిలో డ్యామేజీ జరుగుతుందని, ఈ దశలో కాలేయ మార్పిడి మినహా ఇతర చికిత్సలు లేవన్నారు. పెద్దలకు , చిన్న లకు తేడా లేకుండా వస్తున్న ఈ వ్యాధిని తొలి దశలో గుర్తించెందుకు కడుపులో నీరు చేరడం, పచ్చ కామెర్లు రావడం, కాలేయ వాపు, రెండు కాళ్ళల్లో నీరు వాపు, యూరిన్ తక్కువ కావడం, రక్త ప్రసరణ తగ్గడం, రక్తపు వాంతులు, పసిరిక నాళం (బైల్ డక్ట్) వంటి దెబ్బ తినడం, తీవ్రమైన లక్షణాలు ఉంటే కాలేయ మార్పిడి అవసరమన్నారు. లివరు దాతలు న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండాలంటే దగ్గర బంధువులు మంచిదని, ఇతరులు అయితే అంటే మంచి మనసు ఉన్న బ్రెయిన్ డెడ్ వ్యక్తుల కుటుంబీకుల అనుమతితో లివర్ పొందవచ్చునన్నారు. మానవ శరీరంలో కోల్పోయే శరీర భాగము, పునరుత్పత్తి అయ్యే అవయము కాలేయమేనన్నారు. ఇటీవల కాలంలో ఆధునిక కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స వైద్య విధానాలు, అనంతరం సంరక్షణ పద్ధతులు గణనీయంగా మెరుగుపడ్డాయని సుమారు 90 శాతం మేర జీవన విధానం మెరుగు పడిందన్నారు. లివర్ మార్పిడి చేయించుకున్న రోగులు, ఇచ్చిన దాతలు కూడా రెండు నెలల అనుసంధాన మందుల వాడకంతో దైనందిన జీవితంలో పాల్గొనవచ్చునన్నారు. ముఖ్యంగా వ్యాధిని గుర్తించిన వెంటనే వైద్య నిపుణులను సంప్రదించడం, కాలే య మార్పిడి చేయించుకోవడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చునన్నారు. కాలేయ మార్పిడి అనంతరం ఫాలోప్ ఇమ్మునో మందులను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల జీవన సాఫల్య శాతం పెరుగుతుందన్నారు. కాలేయ య వ్యాధిగ్రస్తులకు ప్రాణం కాపాడేందుకు దగ్గర బంధువులు గాని, దూరపు బంధువులు గాని , రక్త పరీక్షలు అనంతరము కాలేయ దాతలు ముందుగా ముందుకు రావాలని, వారిలో అవగాహన కల్పించాల్సిందన్నారు. ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే శారీరక శ్రమ వ్యాయామం, ఆకు కూరలు, ప్రోటీన్లు గల సంప్రదాయ ఆహారపు అలవాట్లు, ఒత్తిడి లేని జీవనశైలి అలవర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆస్పటల్ మేనేజరు బాల వీరభద్ర, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిందెడు నీటి కోసం బండెడు కష్టాలు



**పట్టించుకోని అధికారులు..**

**సీతానగరం పెన్ పవర్ మే: 21:**సీతానగరం మండలంలోని రాపాక గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామనగరం గ్రామంలో ఎటా వేసవి నీటి కష్టాలు తప్పడం లేదు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వాలు మారుతున్న నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం నేటి వరకు లభించలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో దాహం కేకలు విన్నంటుతుండడంతో బిందెడు నీటి కోసం బండెడు కష్టాలు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శిని అడిగితే గత మే నెల 1 నుంచి రెండు రోజులు పడుతుందని పొంతన లేని సమాధానం ఇస్తున్నారని రాత్రి ఒంటిగంట రెండు గంటలకు వచ్చినప్పుడు పట్టుకోవాలని చెబుతున్నారు అని గ్రామస్తులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆ గ్రామానికి నీటి ఎద్దడి లేకుండా చేయాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# గిరిజన గ్రామాలకు ప్రభుత్వ పథకాలు చేరాలి

**అధికారుల పర్యవేక్షణ కీలకం : ఐటీడీఏ పీఓ, జేసీ ఎస్. ప్రశాంత్ కుమార్**






**గంగవరం, పెన్ పవర్, మే 21 :**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజంగా లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అన్న విషయాన్ని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం గంగవరం మండలం దొరమామిడి గ్రామంలోని రచ్చబండ వద్ద నిర్వహించిన "జన్ జాతీయ గరీమా ఉత్సవ్--2026"లో భాగమైన "జన్ భాగీదారి అభియాన్ -- సబ్ సే దూర్, సబ్సే పహలే" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో నివసించే ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి జన్ జాతీయ గరీమా ఉత్సవ్--2026 కింద జల జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా పీవీటీజీ కుటుంబాలకు గృహాలు, విద్యుత్, రహదారుల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. గిరిజనులకు పింఛన్లు, రేషన్, విద్యుత్, నెట్వర్క్ సేవలు ఎలా అందుతున్నాయో అధికారులతో కలిసి సమీక్షించిన ఆయన, పథకాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జలధార కార్యక్రమం ద్వారా సాగునీరు, తాగునీరు, భూగర్భ జలాల పెంపుకు ఉపాధి హామీ పనులు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పోలవరం జిల్లాలోని ప్రతి గిరిజన గ్రామంలో తాగునీరు, రేషన్, విద్యుత్, సామాజిక పింఛన్లు, రహదారులు, విద్య, వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమానికి ముందు జేసీ దొరమామిడి గ్రామంలోని వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని గ్రామస్తులు తెలియజేయగా, వాటి స్థానంలో కొత్త భవనాల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్, ఐసీడీఎస్ స్టాల్స్, ఆధార్ కేంద్రం, ఐఈసీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ బేబీ రత్నం, ఐసీడీఎస్ పీడీ కె. ఉమా, ఎంపీడీవో వై. లక్ష్మణ్, తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావు, సీడీపీఓ సుచరిత ఆదిలక్ష్మి, ఎంపీటీసీ కె. ఆదినారాయణ, ఏపీవో ప్రకాష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ జెడిగా దామోదర రావు

**ఏలూరు మే 21 పెన్పవర్ :** ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడిగా ఎన్.దామోదర్ రావును నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయనగరం జిల్లా డిడిగా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి కల్పించి బదిలీ చేసింది

## జనసేన బలోపేతం అవడం అంటే జనం బలపడడమే..

- తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 21:** ప్రజల కోసం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కోసం వచ్చిన జనసేన పార్టీ బలపడడం అంటే జనం బలపడడమేనని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట లో బుధవారం రాత్రి నిర్వహించిన జనసేన చేరికల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పారావుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాదేపల్లి నాగరాజు, కొండపల్లి ఈశ్వరరావు, మాదేపల్లి రంగారావు, మాదేపల్లి సూర్యనారాయణ, మాదేపల్లి శ్రీనివాస్, ఆరేపల్లి శ్రీను, కట్ట అన్నవరం, ఖండవల్లి శ్రీనివాసు, షేక్ అలీ సాహెబ్, వెంప వీరయ్య తదితరులు 100 మంది, వెంకట్రావు పాలెం నుంచి మాదాసు సురేష్ ఆధ్వర్యంలో 50 మంది జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నూతనంగా పార్టీలోకి చేరుతున్న వారికి జనసేన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కుల మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేసే పార్టీని ఎండగట్టాలని, దేశ సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న కూటమి సర్కార్కు మరొకసారి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ కులం అంటే నమ్మకమైన కులమని గతంలో ఎస్సీలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని తమకు కాంగ్రెస్ వెన్నంటి ఉందని నమ్మకంతో నేటికీ ఎస్సీ సామాజిక వర్గం కాంగ్రెస్ వెనకాల ఉందని పిల్ల కాంగ్రెస్ అని చెప్పుకుని వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ఎస్సీలకు వచ్చే నిధులను కూడా దారి మళ్లించి వారికి అన్యాయం చేసిందని మండిపడ్డారు. 2019 నుంచి జనసేనలో తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని ఆయన స్పష్టం చేస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ అధ్యక్షత వహించగా నాయకులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గంధం ఏడుకొండలు, మాజీ ఉపసర్పంచ్ నార్పరెడ్డి దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు సిద్ధ వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై దొరమామిడి గ్రామంలో అవగాహన సదస్సు

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- ఎస్ఐ వెంకయ్య




**గంగవరం, పెన్ పవర్, మే 21 :**మహిళల భద్రత, రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళల పట్ల గౌరవంతో ప్రవర్తిస్తూ సురక్షిత వాతావరణం కల్పించేందుకు సమాజం మొత్తం ముందుకు రావాలని గంగవరం ఎస్సై వెంకయ్య పిలుపునిచ్చారు. పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం దొరమామిడి గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీసులు గ్రామ మహిళలు, యువత, ప్రజలకు మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, అత్యవసర సమయంలో పోలీసులను ఎలా సంప్రదించాలి, వేధింపులు ఎదురైతే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలపై వేధింపులు, సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, అసభ్యకర వ్యాఖ్యలు, దుర్భాషలాడటం వంటి చర్యలు చట్టరీత్యా నేరాలని వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకయ్య మాట్లాడుతూ మహిళలను అవమానించే విధంగా ప్రవర్తించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అసత్య ప్రచారాలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో మహిళలు నిర్భయంగా జీవించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి సమాజంలో శాంతిభద్రతలు కాపాడాలని కోరారు.
కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com